వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 3, ఫిబ్రవరి 2024 16 పేజీలు

# పోలింగ్ కేంద్రాల వసతులపై సమగ్ర నివేదిక ఇవ్వాలి

వివరాలు 16లో..

**జిల్లా కలెక్టర్, ఎస్పి**



*మహబూబాబాద్, ప్రభాతవార్త*

పార్లమెంట్ ఎన్నికలకు ఓటర్లు తమ ఓటును స్వేచ్ఛగా వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాలను అన్ని వసతులతో సిద్దంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశించారు. శుక్రవారం ఎన్నికల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పోలింగ్



# ముస్తాబవుతున్న.... మేడారం

వివరాలు 2లో..

- సమీపిస్తున్న దేవతల పండుగలు
- 7న గద్దెల శుద్ధి చేసి ప్రత్యేక పూజలు నిర్వహణ
- గుట్ట గడ్డితో నాలుగు ఊర్లల్లో గుడుల అలంకరణ
- 14న అమ్మవార్ల గద్దెలను శుద్ధి చేసి పండుగ నిర్వహణ
- అదే రోజు దేవతలకు ప్రత్యేక పూజలకు ఊరు కట్టుబడి ఉంటుంది
- దీంతో మహాజాతర ఘట్టం ప్రారంభానికి కొలువు

*మేడారం, ప్రభాతవార్త :*

మహాజాతర సమీపిస్తుందని భక్తుల రద్దీ పెరుగుతున్నందున సమ్మక్క దేవతల పండుగ ఆరంభం అవుతుంది. ఈ క్రమంలో పూజార్లంతా పండుగకు సమీపిస్తున్నారు. ఈ నెల 7న గద్దెల శుద్ధి చేస్తారు. ప్రత్యేక పూజలు నిర్వహణ ఉంటుంది. సిద్ద బోయిన వంశస్తులు ఐదుగురు వెళ్ళి ఉదయాన్నే అడవిలోని గుట్ట గడ్డి తీసుకొచ్చి ఆలయాలను అలంక రిస్తారు. 14వ తేదిన అమ్మవార్ల గద్దెలను శుద్ధి చేసి పండుగ ప్రారంభిస్తారు. దీంతో మాఘశుద్ధ పౌర్ణమి ప్రారంభం అవుతుంది. మహా జాతర సంద ర్భంగా పండుగ ప్రారంభం అవుతారు. పూజార్లు కూడా సన్నద్ధం అవుతున్నారు. ఈ క్రమంలోనే సమ్మక్క సారలమ్మ పండుగకు 15 రోజుల ముందు గానే మేడారంలోని మేడారంలోని సమ్మక్క పూజార్లు...

2 లో..

# పొలిటికల్.... పోస్టింగ్

వివరాలు 2లో..



- పంచాయతీల్లో ప్రత్యేక అధికారిని నియమించేందుకు రాజకీయ జోక్యం
- కఠినంగా వ్యవహరించే వారు వద్దని అధికారులపై ఒత్తిడి
- నచ్చిన అధికారి కోసం పైరవీలు

*వరంగల్ ప్రభాతవార్త :*

గ్రామ పంచాయతీ పాలనలో ప్రధాన భూమిక పోషించే సర్పంచ్‌ల అయిదేళ్ల పాలన ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలనకు నాంది పలికింది. ప్రతీ పంచాయతీకి ఒక అధికారిని నియమించాలని ఆదేశాలు వచ్చాయి. ఇందులో రాజకీయ జోక్యం తప్పడం లేదు. ఇప్పటికే అధికారులు పేర్ల జాబితా తయారు చేయగా కొందరు నాయకుల ఒత్తిడి కారణంగా నిలిపివేసినట్లు తెలిసింది. పలుశాఖల్లో పనిచేసే మండల స్థాయిలో ఆయా శాఖల్లో పనిచేసే సీనియర్ సహాయకులు నుంచి సూరింటెండెంట్ స్థాయి అధికారుల పేర్లు సేకరించారు. జిల్లావ్యాప్తంగా 323 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను కేటాయించాలి. చాలా చోట్ల తమకు నచ్చిన అధికారిని నియమించేందుకు రాజకీయ నాయకులు పైరవీ చేస్తున్నారు. తామ చెప్పిన పనులు చేయాల్సి న వారి కోసం చూస్తున్నారు. కఠినంగా వ్యవహరించే వారు తమకు వద్దని అధికారులపై ఒత్తిడి తేస్తున్నారు. ఇలాంటి వారు వస్తే ఎక్కడ తమ అక్రమాలు బయటపడుతాయోననే ఉద్దేశంతో కొందరు సర్పంచులు పైరవీలు చేస్తున్నట్లు.....

2 పేజీలో

# తీగరాజుపల్లిలో రెచ్చిపోతున్న భూబకాసురులు




- పరకాల ఎమ్మెల్యే రేవూరికి, రెవిన్యూ అధికారులకు కాంగ్రెస్ నేతల ఫిర్యాదు
- రంగంలోకి దిగిన ఎంఆర్వో గ్రామస్తుల సమక్షంలో సర్వే నిర్వహిస్తున్న అధికారులు

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండవ్రరంగల్ సంగెం (వార్త నిఘా టీమ్):*

గత పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో పట్టణాలలో విలువైన భూములతో పాటు నియోజకవర్గ, మండల, గ్రామాల్లో సైతం విలువైన గ్రామకంఠ

# పోలీస్ పొలిటికల్ ఎంట్రీ..!



- పార్లమెంట్ ఎన్నికల బరిలో పోలీసులు..?
- వరంగల్, మహబూబాబాద్ స్థానాలకు తీవ్ర పోటీ
- రాజకీయ వర్గాల్లో చర్చ



*వరంగల్ క్రైమ్ బ్యూరో, ప్రభాతవార్త :*

పార్లమెంట్ ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో కొందరు పోలీస్ అధికారులు ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడానికి ఉవ్విళ్లూరుతున్నారు. ఒకరిద్దరు అధికారులు ఉన్నపళంగా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చి పదవులు చేపట్టాలని ప్రయ త్నాలు ముమ్మరం చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. కొద్ది రోజుల్లో పదవీ విరమణ చేయనున్న అధికారులు రాజకీయ అరంగేట్రం చేయడంలో ముందు వరసలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే తమ మనసులోని మాటను తమ గాడ్‌ఫాదర్ల చెవిలో వేసి టికెట్ కోసం వేట మొదలు పెట్టినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

**అధికార పార్టీలో పోటాపోటీ..**

కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ఆయా పార్టీల నేతలు క్యూ కడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు

2 లో..

# పొలిటికల్ పోస్టింగ్

**మొదటి పేజి తరువాయి**

సమాచారం. మరోవైపు అధికారులు సైతం తమకు నచ్చిన పంచా యతీలు కేటాయించాలని కోరుతుండటం గమనార్హం, కొందరు పెద్ద పంచాయతీ కావాలని.. మరి కొందరు పని తక్కువగా ఉండే చిన్న పంచాయతీలకు ఇన్ చార్జ్‌లుగా నియ మించాలని కోరినట్లు సమాచారం.

**నేడు మంత్రితో సమావేశం**

పల్లె కష్టాలను ప్రత్యేక అధికారులే చూడాల్సి ఉంది. శుక్రవారం వారు పంచాయతీల్లో బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు సంయుక్త చెక్ పవర్ ఉండేది. ప్రస్తుతం ప్రత్యేక అధికారులు, కార్యదర్శులకు సంయు క్తంగా డిజిటల్ కీలను అందజే యను న్నారు. వీరు గ్రామాల్లో తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, సెగ్రిగేషన్ షెడ్లు, ప్రకృతి వనాలు పరిశీలించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో శనివారం రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేయనున్నారు.

**ఎన్నికల నిర్వహణలు లేని వారికి బాధ్యతలు..**

వచ్చే ఏప్రిల్ నెలలో లోక్‌సభకు ఎన్నికలు నిర్వహించ నున్నారు. ఎన్నికల నిర్వహిణలో వివిధ శాఖల అధికారులు పాల్గొనాల్సి ఉంటుంది. అందువల్ల ఎన్నికల నిర్వహణలో భాగ స్వామ్యం లేని ప్రభుత్వ శాఖల అధి కారులను గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధి కారులుగా నియమించారు. ప్రత్యేక అధికారులుగా నియమితులైన వారిలో ఇరిగేషన్, ఆర్అండ్‌బీ ఈఈలు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, తహ సీల్దార్లు, మిషన్ భగీరథ ఏఈలు, ఆర్ఆండ్‌బీ ఏఈలు, సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయధికారులు ఉన్నారు.

# తీగరాజుపల్లిలో రెచ్చిపోతున్న భూ బకాసురులు

**మొదటి పేజి తరువాయి**

భూము లను, చెరువు శిఖం, అసైన్డ్ భూములను బిఆర్ఎస్ పార్టీ పెద్దల అండదండలతో గ్రామస్థాయి, మండలస్థాయి నేతలు సైతం కబ్జాలకు పాల్పడిన సంఘటనలు ఓరుగల్లు జిల్లాలో కోకొల్లలు వరంగల్ జిల్లా సంగెం మండలం, తీగరాజుపల్లి ఎన్‌టిఆర్



శివాజిచౌరస్తాలోని నాలుగు రోడ్ల కూడలిలో తీగరాజుపల్లి రెవిన్యూ పరిధిలోని 563 సర్వే నెంబర్లలో ఒక ఎకరా 23 గుంటల విలువైన ప్రభుత్వ భూమి ఉండగా తీగరాజుపల్లి గ్రామానికి చెందిన ఓ మండల స్థాయి బిఆర్ఎస్ నేత సుమారు 9గుంటల ప్రభుత్వ విలువైన భూమిని కబ్జా చేసి గ్రామంలోని 4 బిఆర్ఎస్ నేతల పెద్దమనుషుల సహకారంతో సుమారు కోటి రూపాయల విలువైన భూమిని ప్లాట్లుగా చేసి అమ్మేశారు. అందులో కొనుగోలు చేసిన లబ్దిదారులు గత ఆరు నెలల క్రితం అక్రమ నిర్మాణాలు చేపట్టారు. కాగా అట్టి నిర్మాణం చేసిన షెడ్లకు ఇంటి నెంబర్ కోసం విశ్వ ప్రయత్నాలు చేసి విఫలమయ్యారు. మేయిన్‌రోడ్డు చౌరస్తాలో విలువైన భూమిని అమ్మేసి అక్రమ నిర్మాణం చేపట్టిప్పటికి అధికార బలం గ్రామానికి చెందిన నలుగురు పెద్ద మను షుల సహకారం ఉండటంతో మండల స్థాయి ఈ భూకబ్జాలకు అట్టి నేత పాల్పడినట్లు తీగరాజుపల్లి గ్రామంలోనే



కాకుండా మండల స్థాయిలో ఈ భూబాగోత విషయం చర్చనీయంశంగా మిగిలింది. అంతే కాకుండా ప్రభుత్వ హైస్కూల్ పక్కన ప్రభుత్వ భూములు సైతం అన్యాక్రాంతం అయినాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కాగా ఇటీవలనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగా అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రామ అధ్యక్షుడు కందికొండ వెంకన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు, గ్రామ యువకులు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకి, మండల రెవిన్యూ అధికారి రాజ్‌కుమార్‌కి, వరంగల్ సబ్‌రిజిస్ట్రార్‌కు సైతం ఇటీవలనే ఫిర్యాదు చేశారు. ఇట్టి విషయాలపై స్పందించిన ఉన్నతాధికారులు, స్థానిక పరకాల శాసన సభ్యులు రేవూరి



ప్రకాష్‌రెడ్డి సర్వే చేసి ప్రభుత్వ భూమిలో ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. సంగెం ఎంఆర్వో వెంటనే స్పందించి గత రెండు రోజులుగా మండల సర్వేయర్‌ను పంపించి గ్రామస్తుల ఎదుటనే సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేశారు. కాగా ఈ విషయం తెలుసుకున్న అట్టినేత మూడో కంటికి తెలియకుండా వరంగల్ కొత్తవాడలోని సబ్ రిజిస్ట్రార్ వద్ద లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేయించే పనిలో ఉండగా విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ నేతలు, యువకులు, పౌరులు సైతం సబ్ రిజిస్ట్రార్‌కు ఫిర్యాదు చేశారు. కాగా రెవిన్యూ అధికారులు సమగ్రంగా సర్వే చేయించి విలువైన ప్రభుత్వ భూములను కాపాడి అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ విలువైన భూమిని కబ్జా చేసి అమ్ముకున్న వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని తీగరాజుపల్లి గ్రామ కాంగ్రెస్ నేతలు ఉన్నతాధికారులను ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మరి అధికారులు ఏం చేస్తారో వేచి చూడాల్సిందే.

# మేడారానికి ముస్తాబవుతున్న పనులు !

**మొదటి పేజి తరువాయి**

సమ్మక్క పూజార్లు కన్నెపెల్లిలోని సారలమ్మ పూజారులు దేవతల పండుగను అట్టహాసంగా చేసేందుకు అంగరంగవైభవంగా జరపాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ఈ నెల 7న ఆలయాలు శుద్ధి చేయాలని ఇటు సమ్మక్క పూజారులు, అటు సారలమ్మ పూజారులు ఈ పండుగను వైభవంగా చేసేందుకు పూజార్లు పూజాలు చేస్తున్నారు. గుట్ట గట్టితో నాలుగు ఊర్లలోని సమ్మక్క పూజార్లు, సారలమ్మ పూజార్లు, పగిడిద్దరాజు పూజారులు, గోవిందరాజు పూజార్లు ఉదయాన్నే వెళ్ళి గుట్ట గట్టి తీసుకుని ఊరిలోని గుడి సమీపంలో చేరుస్తారు. 10 గంటలకు గుడికి చేర్చి ఆ గుట్టగట్టిని డప్పు చప్పుళ్ళతో గుడిపైన పెట్టడం ఆనవాయితీగా నడుస్తుంది. సిద్ధబోయిన వంశస్తులు ఐదుగురు వెళ్ళి ఈ గుట్టగడ్డిని తీసుకు రావడం ఆనవాయితీగా వస్తుంది. 14వ తేదీన అమ్మవార్ల గుడిని శుద్ధి చేయడం, పూజలు చేయడం నడుస్తుంది. ఈ కార్యక్రమాన్నే మండెమెలిగే పండుగగా నిర్వహించడం చేస్తారు. ఇదే రోజు గ్రామ దేవ తలకు డోలు వాయిద్యాలతో ఊరిలోకి వెళ్ళి గ్రామదేవతల ఐదుగురికి దేవత వస్త్రాలను సమర్పిస్తారు. దీంతో మహాజాతర ఘట్టం ప్రారంభం



అవుతుంది. మేడారంలోని సమ్మక్క సారలమ్మ కొండాయి, గోవిందరాజు, పూనుకొండ్లలోని పగిడిద్దరాజులకు పండుగ ప్రారంభం అవుతుందని పూజారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క సారలమ్మ పూజారులు పగిడిద్దరాజు పూజారులు గోవిందరాజు పూజార్లు స్థానికంగా ఉన్నటువంటి అభ్యుదయ సంఘం సభ్యులు పాల్గొంటారు.

# బాలికలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**-డిప్యూటీ సీఈఓ నాగలక్ష్మి**

**భద్రాచలం, ప్రభాతవార్త:**

బాలికలు క్రమశిక్షణగా మెలిగి చక్కని పరీక్ష ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డిప్యూటీ సీఈఓ భద్రాచలం మండల స్పెషల్ ఆఫీసర్ బి.నాగలక్ష్మి పిలుపునిచ్చారు. భద్రాచలం గిరిజన గురుకులంలో శుక్రవారం నిర్వహించిన వాయిస్ ఫర్ గర్ల్స్ ముగింపు వేడుకకు ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. బాలికలు ఇప్పటి నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. తద్వారా సమాజాన్ని అర్థం చేసుకొని ముందుకు సాగుతారని తెలిపారు. భద్రాచలం గిరిజన గురుకుల చరిత్ర అధ్యాపకులు తోటమల్ల బాలయోగి ఈ సందర్భంగా పాడిన పాట పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎల్.సరస్వతి, వాయిస్ ఫర్ గర్ల్స్ ప్రోగ్రామ్ కౌన్సిలర్‌లు వంశిక, శైలజ, హారిక, చైత్రిక, జాహ్నవి, ప్రియ, మనోజ, స్వాతి, కాత్యాయని, సోనాలి, సాయి శృతి తదితరులు పాల్గొన్నారు.

# ఒకటో తారీకునే జీతాలు ఉద్యోగుల్లో హర్షాతిరేకాలు

**ప్రభాతవార్త- బాలసముద్రం:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెప్పినట్లుగానే ఒకటో తారీకునే జీతాలు వారి అకౌంట్లో జమ చేయడం పట్ల వారిలో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. గత ప్రభుత్వంలో ఉద్యోగుల, ఉపాధ్యాయుల జీతాలు ఎప్పుడు జమవుతాయోనని ఒకటో తారికే నుంచి నెల అంతా ఎదురుచూపులు చూడాల్సి వచ్చేది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒకటో తారీకునే ఉద్యోగ, ఉపాధ్యాయులకు వేతన చెల్లింపులు జరిగిపోవడం ఆయా వర్గాల్లో రెండు ప్రభుత్వాల పనితీరును చర్చనీయాంశం చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగ ఉపాధ్యాయులకు జీతాలు ప్రతి నెల చెల్లించక తప్పదని అలాంటప్పుడు ఆలస్యం చేసి ప్రయోజనం ఏంటని ఒకటో తారేకున వారికి వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆర్థిక శాఖను అధికారులు ఆదేశించారు. ఒకటవ తేదిన జీతాలు రావడంతో ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాల కుటుంబాల్లో ఆనందోత్సావాలు వ్యక్తం అవుతున్నాయని వరంగల్ జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలు తెలిపారు.

# పోలీస్ పొలిటికల్ ఎంట్రీ..!

**మొదటి పేజి తరువాయి**

సైతం అధికార కాంగ్రెస్ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇవ్వడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. ఐతే మరికొద్ది రోజుల్లో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న దృష్ట్యా కాంగ్రెస్‌లో చేరే అధికారుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. ఈ క్రమంలో కొందరు అధికారులు గోప్యంగా తమ వ్యవహారం నడిపిస్తున్నారు. మరికొందరు ఏకంగా కాంగ్రెస్ అగ్రనేతలను కలుస్తూ టికెట్ కేటాయించాలని అభ్యర్థిస్తున్నారు. ముఖ్యంగా కొంతమంది పోలీస్ అధికారులు ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి రెండు పార్లమెంట్ స్థానాల నుంచి బరిలోకి దిగేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

**ఖాకీ వదిలి ఖద్దరు..!**

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరంగల్, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాలకు అధికార కాంగ్రెస్ పార్టీలో తీవ్ర పోటీల నెలకొంది. వరంగల్ ఎస్సీలకు రిజర్వు చేయగా, మహబూబాబాద్ ఎస్టీలకు కేటాయించారు. ఈ నేపథ్యంలో ఆయా స్థానాల నుంచి టికెట్ల కోసం అధిక సంఖ్యలో అభ్యర్థులు పోటీపడుతున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజవర్గం నుంచి టికెట్ దక్కించుకున్న మాజీ పోలీస్ అధికారి నాగరాజు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దీంతో రాజకీయాల్లో చేరాలనే ఆలోచనలో ఉన్న పోలీస్ అధికారుల్లో అంచనాలు పెరిగాయి. ఈ మేరకు కొందరు అధికారులు కాంగ్రెస్ పార్టీలో చేరి టికెట్ దక్కించుకోవాలని రాజకీయం నడుపుతున్నారు. ప్రధానంగా వరంగల్ పార్లమెంట్‌కు ఓ ఏఎస్పీ స్థాయి అధికారి, గతంలో వరంగల్ సీపీగా పనిచేసిన అధికారి సైతం ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. అదేవిధంగా మహబూబాబాద్‌కు ఎస్పీ స్థాయి అధికారితో పాటు వరంగల్‌లో ఆర్ఐగా పనిచేస్తున్న అధికారి పోటీపడుతున్నట్లు తెలిసింది. కొద్దిరోజులు గడిస్తే కానీ ఈ ప్రచారానికి తెరపడే అవకాశాలు లేకపోలేదు.

# సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌తో మర్యాద పూర్వక కలయిక

**రఘునాథపాలెం ప్రభాతవార్త, ఫిబ్రవరి 02:**



రఘునాథపాలెం పోలీస్‌స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తుమ్మలపల్లి శ్రీహరిని శుక్రవారం మండల కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో మర్యాద పూర్వక కలయికతో పాటు పుష్పగుచ్చాలు అందచేసి అభినందనలు తెలిపారు. ఖమ్మం అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాణోతు కోటేశ్‌నాయక్ సమక్షంలో సిఐను స్టేషనులో స్వయంగా కలిసి కాంగ్రెస్ పార్టీ తరపున తమవంతు సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హర్యాతండా గ్రామశాఖ అధ్యక్షులు అజ్మీరా మంగీలాల్, జతియాతండా అధ్యక్షులు బానోతే మోహన్, వాంకుడోత్ చందర్‌నాయక్, ఉపేందర్ పాల్గొన్నారు.

# ఈ నెల 12న అప్రెంటిస్ మేళా..

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 2॥**

ఈ నెల 12 మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్ మేళా నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనర్ బి.ప్రభాకర్ తెలిపారు. నిర్వహిస్తున్న అప్రెంటిస్ మేళాలో పాల్గొన్నాలని అన్నారు. జిల్లాలో ఐటీఐ పూర్తి చేసి యువతి, యువకులుఅప్రెంటిస్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# హత్యా కేసులో నిందితుల అరెస్టు, 24 గంటల లోపు కేసు చేధించిన సిఐ

## అరెస్టు చేసి రిమాండ్‌కు పంపిన పోలీసులు

*ములుగు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :*

హత్యా కేసులో భార్యభర్తలు ఇద్దరిని అరెస్టు రిమాండ్‌కు పంపినట్లు ములుగు సిఐ రంజిత్ కుమార్ తెలిపారు. వివరాలలోకి వెళితే.., మల్లంపల్లి గ్రామానికి కావటి భిక్షపతి తమ్ముడు కావటి సుధాకర్ లకు మల్లంపల్లి శివారులో రెండున్నర ఎకరాల వ్యవసాయ భూమి కలదు. ఇట్టి భూమి పంపకంలో దారి గురించి గత కొంత కాలంగా గడవలు జరుగుతుండేవి. కావటి భిక్షపతి తన మొక్కజొన్న చేను చుట్టూ అడవి జంతువుల నుండి రక్షణ కోసం జే వైరుతో తీగను కట్టి, రాత్రులందు దీనికి కరెంటు కనెక్షన్ ఇచ్చి, దినములో తీసివేస్తారు. ఈ నెల 31 తేదీన



భిక్షపతి ఒంటరిగా తన మొక్కజొన్న చేనుకు నీళ్లు పారించుతుండగా, భిక్షపతిని కరెంటు కనెక్షన్ ఇచ్చి చంపాలనే ప్లాన్‌తో ఉండి, ఇదే మంచి అవకాశంగా భావించి కావటి సుధాకర్, అతని భార్య కావటి రాధిక స్టార్టర్ నుండి కరంటు కనెక్షన్ ఇవ్వగా, విషయం తెలియని భిక్షపతి విద్యుత్ వైర్లకు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు చేయగా ములుగు ఎస్సై వెంకటేశ్వర్లు కేసు నమోదు చేయగా, సిఐ మేకల రంజిత్ కుమార్ కేసును దర్యాప్తు చేసి 24 గంటల్లోనే కేసు చేధించి నిందితులు సుధాకర్, రాధిక అలియాస్ మాధవి లను అరెస్టు చేసి రిమాండ్ చేశారు.

# బ్రెయిన్‌స్ట్రోక్‌తో యువకుడు మృతి

## నివాళులర్పించిన డిసిసి అధ్యక్షుడు

*గూడూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త*

గూడూరు ఎస్సీ కాలనీకి చెందిన రాహుల్‌గాంధీ సేవాసమితి మండల అధ్యక్షుడు, యూత్ కాంగ్రెస్ నాయకుడు జన్ను రాజు (26) బ్రెయిన్‌స్ట్రోక్‌తో మృతి చెందిన సంఘటన బంధుమిత్రులను, ఆ పార్టీ వర్గాలను విషాదంలో ముంచింది. గత నెల 31 రాత్రి తీవ్ర అస్వస్థతకు గురైన రాజును ఖమ్మంలోని ఓ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన గురువారం రాత్రి మృతి చెందాడు. అవివాహితుడైన రాజు మృతి సంఘటన కాలనీ వాసులను తీవ్రంగా కలచివేసింది. కాగా రాజు



మృతదేహాన్ని డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి శుక్రవారం సందర్శించి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యు లను ఓదార్చారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లుతో పాటు శ్రీపాల్‌రెడ్డి, కొమ్మాలు, బొల్లి కొండ మధు, చంటి స్వామి, రసూల్, యాకయ్య, శ్రీనివాస్, శివ కృష్ణ తదితరులు ఉన్నారు. ఇదిలా ఉండగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మరో నాయ కుడు యాకుబ్ పాషాతో కలిసి రాజు మృత దేహాన్ని సందర్శించి నివాళు లర్పించి కుటుంబ సభ్యు లను పరామ ర్శించారు. కాగా గూడూరు మాజీ ఎంపిపి



నూనావత్ రమేష్ నాయక్ కూడా మృతుడు రాజు కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థికసా యమం దించారు. కాలనీ వాసుల కన్నీటి వీడ్కోలు మధ్య అదేరోజు సాయంత్రం రాజు అంత్య క్రియలు నిర్వహించారు.

# మానుకోటలో గంజాయి పట్టివేత

## -కేజిన్నర గంజాయి, స్కూటీ స్వాధీనం, ఇద్దరి అరెస్ట్

*మహబూబాబాద్,ఫిబ్రవరి2,ప్రభాతవార్త*

మహ బూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో శుక్ర వారం పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు చేస్తుండగా ఇద్దరు వ్యక్తులను గంజాయి పట్టుబడినట్లు మహబూబాబాద్ టౌన్ ఇంచార్జ్ ఎస్‌హెచ్ఓ రమేష్ తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ టౌన్ ఎస్సై పవన్‌కుమార్ ఆధ్వర్యంలో ఉదయం వెహికిల్ చెకింగ్ నిమిత్తం స్థానిక ఆర్టిగార్డెన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో బయ్యారం నుండి మహబూబాబాద్ వస్తున్న ఒక స్కూటీపై ఇద్దరు అనుమానంగా కనిపించడంతో ఆపి చెక్ చేయడం జరిగిందన్నారు. స్కూటీ పత్రాలు అడుగగా తడబడుతూ సమాధానం చెప్పడం, స్కూటీకి నెంబర్ ప్లేట్ లేకపోవడంతో డిక్కిలో చెక్‌చేయగా అందులో ఎండిపోయిన ఆకులు, పువ్వులు, చిన్నచిన్న కొమ్మలు, గింజలు ఉండి ఘాటైన వాసన రావడంతో వెంటనే వారిని అదుపు లోకి తీసుకోవడం జరిగిందన్నారు. వారిని విచా రించగా ఒకరు మహబూ బాబాద్‌లోని వెంకటేశ్వర బజార్‌కు చెందిన మేక లోకేష్, మరొకరు మహబూబాబాద్ మార్కండేయ కాలనికి చెందిన ఇస్లావత్ సాయి గణేష్‌లు అని తెలింది. వారు గత నెల 24న సదరు ప్రాంతానికి వెళ్లి అక్కడ వారికి తెలిసిన వారి నుండి రూ.8వేలకు కిలోన్నర గంజాయిని కొనుగోలు చేసి దానిని ప్యాక్ చేసి స్కూటి డిక్కిలో పెట్టుకొని మహబూ బాబాద్‌కు తిరిగి వస్తున్న క్రమంలో పట్టుబడడం జరిగింద న్నారు.



అందులో కొంత గంజాయిని తాము త్రాగడానికి ఉంచుకొని మిగిలింది ఖర్చుల కోసం విక్రయించనున్నట్లు వారు తెలిపారన్నారు. నిందితుల వద్ద స్వాధీనం చేసుకున్నగంజాయి విలువ సుమారు రూ.37,500ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఎస్సై రామారావు తదితరులు ఉన్నారు. తనిఖీలో కానిస్టేబుల్స్ సుధీర్, రాజు, సురేందర్, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

# అన్నారం దర్గా చెరువులో గుర్తుతెలియని మహిళ మృతి

*పర్వతగిరి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త*

అన్నారం దర్గా చెరువులో ఒక గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్లు పర్వతగిరి ఎస్ఐ తెలిపారు. చామనచాయ, ఎత్తు 5.4, సుమారు 20 నుండి 25 సంవ త్సరాల వయస్సు, నలుపు రంగు పంజాబి డ్రెస్ వేసుకొని ఉన్నట్లు గుర్తిం చారు. ఇట్టి మహిళ మృతదేహంకి సంబంధించి వివరాలు తెలిసిన వారు పర్వతగిరి పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ 8712685242, 8712685241 నెంబర్లను సంప్రదించా లన్నారు.



# మృతురాలి కుటుంబానికి పరామర్శ

*గూడూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త*

గూడూరులోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన సీనియర్ జర్నలిస్టు చిలువుల సారంగబాబు భార్య శోభారాణి నాలుగు రోజుల క్రితం మృతి చెందగా గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి ఆ పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం కుటుంబ సభ్యు లను పరా మర్శించారు. ఆమె చిత్రపటం వద్ద నివాళుల ర్పించారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నాయ కులు ఎండి యాకు బ్‌పాషా, దోమ ఉపేం దర్, పత్యం వెంకన్న, కుమార స్వామి, సతీష్ పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో గీతకార్మికుడికి గాయాలు

*గూడూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త*



మండలంలోని అయోధ్యాపురం గ్రామ సమీపంలో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన గౌడ గీతకార్మికుడు పూజారి సదయ్యకు (55) తీవ్రగా యాల య్యాయి. గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. రోజు లాగే సదయ్య కల్లు గీసేందుకు గాజులగట్టు శివారులో ఉన్న తాటి చెట్ల వద్దకు ద్విచక్రవాహనంపై వెళుతున్న క్రమంలో బోడ గుట్ట వద్ద ఎదురుగా వస్తున్న గూడూరులోని మినరల్ వాటర్ ప్లాంటుకు చెందిన ఓ ఆటో ట్రాలీ ఢీకొట్టిందని తెలిపారు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన సదయ్యను వెంటనే 108లో గూడూరు సిహెచ్‌సికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారని, ప్రమాదంలో ఆయన కాలు విరగడంతో పాటు తలకు దెబ్బ తగిలిందని, మెరుగైన వైద్యం కొరకు వరంగల్‌కు తరలించాలని వైద్యులు చెప్పడంతో అక్కడి నుండి వరంగల్‌కు తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గార్ల యువకుడు మృతి

*గార్ల, ఫిబ్రవరి2 ప్రభాతవార్త:*



హైదరాబాద్ పట్టణంలో ప్రమాదవశాత్తు జరిగిన రోడు ప్రమాదంలో గార్లకు చెందిన ఓ యువకుడు మృతిచెందిన విషాద సంఘ టన గురువారం రాత్రి చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన వల్లపుదాసు రమేష్ వెంక టమ్మ దంపతుల కుమారుడు వల్లపుదాసు రాబిన్(23) హైదరా బాద్‌లో బిటెక్ విద్యను పూర్తి చేసి తదుపరి విద్యకై శిక్షణ తీసు కుంటు న్నారని తెలిపారు. తనస్నేహితుడు నానితో కలిసి ద్వీచక్ర వాహనంపై ఒఫంక్షన్‌కు వెళ్లి తిరిగి రూమ్‌కి వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కారు ద్వీచక్రవాహం ఢీకొన్న ఘటనలో రాబిన్ అక్కడికక్కడే మృతిచెందగా, స్నేహితుడికి గాయాలయ్యాయి. కష్టపడి ఉన్నత విద్యను పూర్తిచేపించగా కొన్ని రోజులలో ఏదైన ఉద్యోగంలో స్థిరపడి కుటుంబానికి ఆసరాగా నిలుస్తాడని ఆశపడ్డామని ఇలా ప్రమాదంలో మృత్యువాత పడతాడని కలలో కూడ అనుకోలేదని తల్లి దండ్రులు, బంధువులు విలపిస్తుతీరు అందరిని కంటతడి పెట్టిం చాయి. మృతిచెందిన వార్తతో కాలనీలో విషాదఛాయలు అలుము కున్నాయి.

## నల్లబెల్లం, పటిక పట్టివేత

### : ఎస్సై క్రాంతి కిరణ్

*నెల్లికుదురు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త*

పోలీసుల తనిఖీలో బాగంగా రూ.1లక్ష 60వేల విలువైన నల్లబెల్లం,పటికను పట్టుకుని స్వాధీనం చేసుకోవడంతోపాటు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ....పోలీసుల తనిఖీల్లో (పెట్రోలింగ్‌లో) బాగంగా నమ్మదగిన సమాచారం మేరకు మండలంలోని నిమ్మతండాలో శుక్రవారం ఏఎస్ఐ యాకయ్య పోలీసులతో కలిసి తండాలో తనిఖీ నిర్వహిస్తున్న క్రమంలో తండాకు చెందిన గుగులోతు శంకర్ తండ్రి బాషా ఇంటిలో నిల్వ ఉంచిన ఒక్కొక్కటి 50కేజీల బరువైన 30 భస్తాల నల్లబెల్లం (15 కింటాళ్ళు),2 కింటాళ్ళ పటికను పట్టుకుని పటిక,బెల్లంను స్వాధీనం చేసుకోవడంతోపాటు సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



# బాధ్యతలు లేవని బాధపడ వద్దు

**-తిరిగి ఎన్నికల బరిలో నిలిచి గెలుపొందాలి..**

**-జడ్పీటీసీ లింగమల్ల శారధ, ఎంపిపి రత్నం సుబద్ర**

**-ఘనంగా సర్పంచ్‌ల వీడ్కోలు సమావేశం**

మహాముత్తారం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

బాధ్యతలు లేవని బాధపడవద్దని, తిరిగి రానున్న ఎన్నికల బరిలో నలిచి గెలుపొందాలని జడ్పీటీసీ లింగమల్ల శారధ-దుర్గయ్య, ఎంపిపి రత్నం సుబద్ర-సడవలి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన సర్పంచ్‌ల ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఎంపిపి రత్నం సుబద్ర-సడవలి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా జడ్పీటీసీ లింగమల్ల శారధ-దుర్గయ్య విశిష్ట అతిధిగా హాజరై మాట్లాడారు. సర్పంచ్‌ల పదవీకాలంలో చేసిన పనులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లుల కోసం మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లి చెల్లింపు అయ్యేలా చూస్తామన్నారు. ఎంపిపి రత్నం సుబద్ర-సడవలి మాట్లాడుతూ..గురువారంతో పదవీకాలం పూర్తయిన సర్పంచ్‌లకు పదవీ బాధ్యతలు లేవని బాధపడకుండా ప్రజలలో ఉండి సేవ చేసి మళ్లీ ఎన్నికల బిరలో నిలిచి ఏదోఒక పదవి పొందాలని అన్నారు. అదేవిధంగా యంపిడిఓ పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ.. సర్పంచ్‌ల ఎన్నికైనప్పటి నుండి ఇప్పటి వరకు ఇక్కడ పని చేయడంతో, అందరూ ఆత్మీయంగా ఉండటం, ప్రస్తుతం పదవీకాలం పూర్తి కావడం బాధగా ఉందని, కానీ వీరి హయంలో చేపట్టిన స్మశాన వాటిక, సెగ్రిగేషన్ షెడ్, డంపింగ్ యార్డు, పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం, రైతు వేదిక మొదలైనటువంటి పనులు చిరస్థాయిగా ఉంటాయన్నారు. మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్ రావు, ఎస్సీ కార్పోరేషన్ ఈడి, భూపాలపల్లి తాసీల్దార్ డి.శ్రీనివాస్, యంపిఓ యం.వెంకటేశ్వర్ రావు, పిఆర్ ఏఈ యం.రమేష్ బాబు, మండల వ్యవసాయాధికారి కల్వల సతీష్ కుమార్, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## కాటారం వార్త

## క్రీడాకారులకు టీషర్ట్‌ల పంపిణీ

మహాముత్తారం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



మహాముత్తారం మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కమ్మరి రాజయ్య క్రికెట్ క్రీడాకారులకు 15 టీషర్ట్‌లను తన సొంత ఖర్చులతో శుక్రవారం అందజేశారు. 5మండలాల శ్రీపాద క్రికెట్‌లో భాగంగా క్రీడాకారులకు టీషర్ట్‌లను అందజేయడం జరిగిందని వారు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వేముల మధూకర్, కాంగ్రెస్ నాయకులు రాయకర్ ఉన్నారు.

## అడ్వాంటా సీడ్స్ కంపెనీ మిర్చి క్షేత్ర ప్రదర్శన

కాటారం(మహదేవపూర్), ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలకేంద్రంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో అడ్వాంటా సీడ్స్ కంపెనీ వారి గోల్డెనన వండర్ హార్ట్ మిర్చి రకాన్ని కొరిపెల్లి రవీందర్ రావు రైతు చేనులో ప్రదర్శన క్షేత్రం నిర్వహించారు. సుమారు 200మంది రైతుల ప్రదర్శనను తిలకించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న వాతావరణంలో అన్ని రకాల చీడపీడలను తట్టుకొని పచ్చదనంతో తోట ఏపుగా పెరిగి మంచి కాపు వచ్చిందని పలువురు రైతులు ఆనందం వ్యక్తం చేశారు. కంపెనీ మేనేజర్ మనోజ్ చౌదరి మాట్లాడుతూ..రైతులు నాణ్యమైన విత్తనాన్ని ఎచుకోవాలని అధిక దిగుబడి పొందడానికి సలహాలు సూచనలను అందించారు. కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్లు కటకం అశోక్, కడార్ల శంకర్, డీలర్లు రాజబాబు, శేఖర్, కంపెనీ ప్రతినిధి తోట సమ్మయ్య పాల్గొన్నారు.



## ప్రత్యేకాధికారిగా బాధ్యతలు చేపట్టిన యంపిడిఓ శంకర్ నాయక్

కాటారం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



సర్పంచ్‌ల బాధ్యతలు గురువారంతో ముగియడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని గ్రామాలల్లో ప్రత్యేకాధికారులు బాధ్యతలు చేపట్టారు. ఇందులో భాగంగానే మండలంలోని గంగారం, ధన్వాడ గ్రామ పంచాయతీల ప్రత్యేకాధికారిగా కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. అదేవిధంగా గ్రామంలోని పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. మోడల్ స్కూల్, రేషన్ దుకాణాలను తనిఖీ చేసి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం వారిని శాలువాతో ఘనంగా సన్మానింపజేశారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు బీరెల్లి కరుణాకర్, ఈర్నాల ఉమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాటారం గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారిగా సంజీవరావు

కాటారం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



కాటారం గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారిగా సంజీవరావు శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా గ్రామ పంచాయతీలోని సమస్యలపై వారు ఆరా తీశారు. కాటారం గ్రామపంచాయతీలోని 5వ వార్డులో ఉపయోగం లేని పాడుబడ్డ బావి, ఓహెచ్‌ఆర్ నీళ్ల ట్యాంకులు, హనుమాన్ గుడిలోని బోరు నీటిని వారు పరిశీలించారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ నర్సరీని సందర్శించారు. పంచాయతీ కార్యదర్శి, కారోబర్‌లతో పలు సూచనలు తీసుకున్నారు. ఈసందర్భంగా ప్రత్యేకాధికారి సంజీవరావు మాట్లాడుతూ..నర్సరీలలో లక్ష్యానికి పైగా మొక్కలు పెంచాలని, దానికి అనుగుణంగా విత్తనాలను, నారు మొక్కలను తయారు చేసుకోవాలని వారు సూచించారు. నీళ్ల ట్యాంకులను నెలలో 3సార్లు శుభ్రం చేయాలని, క్లోరినేషన్ ప్రక్రియ ముఖ్యమని తెలిపారు. వెంటనే పాడుబడ్డ బావులను పూడ్చివేయాలని ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో సదరు అధికారులు ఉండాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షఫీర్ ఖాన్, కారోబర్ దోమల శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# క్రీడలతో స్నేహపూర్వక వాతావరణం

**-శ్రీపాద స్మారక క్రికెట్ టోర్నిని ప్రారంభించిన శ్రీనుబాబు**

కాటారం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

క్రీడలతో స్నేహపూర్వక వాతావరణం లభిస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. కాటారం మండలకేంద్రంలో శుక్రవారం కాటారం సబ్ డివిజన్ పరిధిలోని కాటారం, మల్హర్‌రావు, మహాముత్తారం, మహదేవపూర్, పలిమెల మండలాల స్థాయి శ్రీపాద స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను కార్యక్రమంలో శ్రీనుబాబు ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ..క్రీడల వలన మానసిక ఒత్తిడిని తగ్గించే అవకాశం ఉందని. కావున అందరూ సాధ్యమైనంత వరకు



క్రీడల్లో అయినా రోజులో కొంత సమయం కేటాయిస్తే ఆరోగ్యవంతంగా జీవించవచ్చని అన్నారు. యువకులు కేవలం చదువుతోనే కాకుండా క్రీడారంగంలో కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించే అవకాశం ఉందని, అలాగే యువతి, యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడా రంగంలో ముందుకు వెళ్లాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిటీసీలు జాడీ మహేశ్వరి, మహేష్ రవీందర్ రావు, ఉడుముల విజయా రెడ్డి, రాష్ట్ర మహిళా కార్యదర్శి ఆంగోత్ సుగణ, డిసిసి ప్రదాన కార్యదర్శి ఎలుబాక సుజాత, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఒన్న వంశవర్ధన్ రావు, తెప్పెల దేవేందర్ రెడ్డి, అంగజాల అశోక్ కుమార్,యూత్ కాంగ్రెస్ నుండి విలాస్ రావు, చీమల సందీప్, పసుల మొగిలి, మేడిపల్లి కిరణ్, జాగరి రాజబాపు, కదారి విక్రమ్, బెల్లంకొండ రామన్న, కొట్టె ప్రభాకర్, శ్రీకాంత్ నాయక్, తోటపల్లి సంపత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి చేయూత

పాలకుర్తి, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రానికి చెందిన పూసల కులస్తుడు గుంటుపల్లి కుమార్ అనారోగ్యరిత్యా మరణించాడు. ఈసందర్భంగా ఆయన కుమారుడు గుంటుపల్లి సాయిసందీప్‌ను చుక్కా రామయ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మాచర్ల పుల్లయ్య ఆధ్వర్యంలో బైర భార్గవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన కుటుంబానికి నిత్యావసర సరుకులను అందచేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పీర్ట ప్రధాన కార్యదర్శి బైరుభార్గవ్, మాజీ ఎంపీపీ గడ్డం యాకసోమయ్య, ఎస్సీ సెల్ మండలపార్టీ అధ్యక్షులు గాదెపాక భాస్కర్, కామారపు సునీల్, యాకోబ్‌రెడ్డి, భాస్కర్ శ్రీనివాసరావు, దండేయకుమార్, పాస్టర్ మహేందర్, సంపత్, పన్నీరు వెంకన్న, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ మంత్రిని కలిసిన ఆర్టీసి రిటైర్డ్ ఎంప్లాయిస్ సీనియర్ సిటిజన్ ఫోరం

ప్రభాతవార్త- బాలసముద్రం:

ఆర్టీసి రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ సీనియర్ సిటిజన్స్ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు తెలిపి వినతిపత్రం సమర్పించారు. అలాగే రవాణా శాఖ మంత్రి ఓఎస్‌డి డి.వేణుని కలిసి వినతిపత్రం సమర్పించారు. దీర్ఘకాలంగా ఉన్న తమ సమస్యలను పరిష్కరించమని కోరగా వారు సానుకూలంగా స్పందించారు. త్వరలో ముఖ్యమంత్రితో మాట్లాడి మీ సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని రవాణాశాఖ మంత్రి హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో



సుధాకర్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఏ.నరసింహారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్, కే.నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫరీద్, రాష్ట్ర కోశాధికారి పాల్గొన్నారు.

## విస్తృతంగా పట్టబద్దులందరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు చేసుకోవాలి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కోసం భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశం మేరకు శుక్రవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ప్రతిడివిజన్‌లో ముమ్మరంగా చేపట్టాలని హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. తదనంతరం వినయ్‌భాస్కర్ అదేవిధంగా టెలికాన్ఫరెన్స్‌లో కేటీఆర్ మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకగా మండలిలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచే అభ్యర్థిని గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. గతంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే కేసిఆర్ నాయకత్వంలో నిరుద్యోగులకు 2లక్షల30వేల ఉద్యోగాలను భర్తీ చేయడమే కాకుండా ఐటి రంగంలో 9లక్షల ఉద్యోగాలు, టిఎఎస్ ఐపాస్ విధానం ద్వారా విదేశీ పెట్టుబడులను తీసుకొచ్చి ప్రైవేటు రంగంలో పరిశ్రమలు పెట్టడం ద్వారా సుమారు 17లక్షల ఉద్యోగాలను గత కేసిఆర్ ప్రభుత్వం కల్పించడం జరిగిందని శాసనమండలిలో నిరుద్యోగుల పక్షాన కొట్లాడే గొంతుకగా బిఆర్ఎస్ పార్టీ నిలిచిందని తెలుపుతూ. గ్రాడ్యుయేట్లు అందరు భారత రాష్ట్ర సమితి బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతు నిలిచేందుకు సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్‌కళాశాలలో కేంద్రం2024 బడ్జెట్‌పై చర్చ

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం గురువారం ప్రకటించిన 2024-25వార్షిక ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సామాన్య మానవునికి ఏమాత్రం దోహదపడదని, సంపన్న వర్గాలకు మాత్రమే ఉపయోగపడుతుందని ఆర్ట్స్ అండ్‌సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు అన్నారు. కళాశాలలోని అర్థశాస్త్ర విభాగం అధ్యక్షుడు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్ అధ్యక్షతన నిర్వహించిన 2024-25కేంద్ర బడ్జెట్‌పై చర్చ కార్యక్రమానికి హనుమంతు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బడ్జెట్‌లో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌కు నిధులు సగానికి సగం కట్ చేయడం బట్టి చూస్తే ప్రభుత్వరంగ సంస్థలను రోజురోజుకు నిర్వీర్యం చేసే విధంగా ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఆయన అన్నారు. డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్ మాట్లాడుతూ పెరిగిపోతున్న నిరుద్యోగితనం తగ్గించడంలో చేపట్టే చర్యలు ఏమాత్రం పేర్కొనలేదని, వేతన జీవులకు కూడా ఈ బడ్జెట్‌లో ఎలాంటి పన్ను మినహాయింపు ఇవ్వలేదని అన్నారు. ఈ బడ్జెట్ పూర్తిగా ఉన్నత వర్గాలకు దోహదపడుతుందని అర్థశాస్త్ర విభాగం అధ్యాపకులు డా.శేషు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో అధ్యాపకులు డా.కోమటి లక్ష్మీనారాయన, డా.ఎర్రబొజ్జు రమేష్, డా.హరిశంకర్, డా.సంజీవ్, డా.దాస్, విద్యార్థులు పాల్గొన్నారు.



# టీఎంయూ మహాసభకు అధిక సంఖ్యలో తరలిరండి

### -ఆర్టీసి టీఎంయు రాష్ట్ర అధ్యక్షులు పట్టాభి లక్ష్మయ్య

ప్రభాతవార్త- బాలసముద్రం:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ కోసం పోరాడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ విభజనకు ప్రముఖ పాత్ర వహించిన ఆర్టీసి ఉద్యమ నేత కార్మిక పక్షపాతి అశ్వద్దామరెడ్డి ఏర్పాటు చేసిన సభకు ఆర్టీసి తెలంగాణ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని హిమగిరి ఫంక్షన్‌హాల్, ఎల్బీనగర్‌లో ఫిబ్రవరి 4వ తేదిన ఉదయం 10గంటలకు జరిగే టీఎంయు మహాసభకు వరంగల్ జిల్లాలోని 9 డిపోల అధ్యక్ష కార్యదర్శులు గ్యారేజ్ సెక్రటరీలు జిల్లాలోని రాష్ట్ర, జోనల్, రీజియన్, డివిజన్, డిపో నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని టిఎంయు రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాభిలక్ష్మయ్య పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకొని కార్మికులపై పెరిగిన పనిభారాలు పని ఒత్తిడికి పరిష్కార మార్గాలు యూనియన్ల పునరుద్దరణ కార్మికులకు రావలసిన 2017, 2021 పీఆర్సీలు, ప్రభుత్వం నుండి ఆర్టీసికి రావాల్సిన సిసిఎస్ డబ్బులు పీఎఫ్ డబ్బులు, తక్షణమే ఆర్టీసి విలీన ప్రక్రియ పూర్తి చేసి అపాయింటెట్ డేటు ఇవ్వాలని తదితర అనేక సమస్యల పరిష్కారం కోసం కార్మికులకు రావాల్సిన ఆర్థిక బకాయిలపై చర్చ ఇటు ప్రభుత్వానికి ఇటు యాజమాన్యానికి అనుసందానంగా సమస్యల పరిష్కార మార్గా లు అన్వేషించడానికి ఈ



సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని పట్టాభి లక్ష్మయ్య తెలియజేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమ నేత ప్రొఫెసర్ కోదండరాం పాల్గొంటు న్నారని తెలియ జేశారు. సమస్యల పరిష్కారానికి ప్రతి డిపో నుండి అధిక సంఖ్యలో కార్మికులు నాయకులు హాజరై రాష్ట్ర నాయకత్వానికి మన సమస్యలు తెలియజేయాలని ఈ మహాస భను విజయవంతం చేయాలని పట్టాభి లక్ష్మయ్య పిలుపునిచ్చారు.

## హన్మకొండ వార్త

## ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాలబాలికల సెలక్షన్

ప్రభాతవార్త-సుబేదారి:



ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలోబాలబాలికలకు ఆదివారం ఉదయం 10 గంటలకు జేఎన్ఎస్ గ్రౌండ్స్‌లో సెలక్షన్స్ నిర్వహించడం జరుగుతుంది. ఈ సెలక్షన్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలబాలికలను ఎంపిక చేసి హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయికి ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టును ఎంపిక చేస్తారు అని ఒక ప్రకటనలో ఉమ్మడి వరంగల్ జిల్లా సెక్రటరీ బి వీరన్న తెలిపారు.

## రేస్ ఎనర్జీ బ్యాటరీ స్వాపింగ్ స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

ప్రభాతవార్త-సుబేదారి:



హన్మకొండ ములుగు రోడ్డు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన రేస్ ఎనర్జీ బ్యాటరీ స్వాపింగ్ స్టేషన్‌ను వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎవరిపై ఆధారపడకుండా స్వశక్తితో షాప్‌ను ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో 30వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజయ్య యాదవ్, తోట పవన్, అహ్మద్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వరంగల్ మాజీ డిసిసిబి ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి

ప్రభాతవార్త-బాలసముద్రం:

హనుమకొండ జిల్లా తెలంగాణ వాణి దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ల ఆహ్వాన మేరకు ముఖ్య అతిథిగా హాజరై నూతన సంవత్సర క్యాలెండర్‌ను వరంగల్ జిల్లా మాజీ డిసిసిబి ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాజీపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట్ల రాజు యాదవ్, దర్గా సొసైటీ మాజీ పిఏసిఎస్ వైస్ చైర్మన్ గుంగుల శ్రీనివాస్ రెడ్డి, కడిపికొండ గ్రామ శాఖ అధ్యక్షుడు కట్కూరి రమేష్, ఉడి వరంగల్ జిల్లా ఎడిటర్ తిరుపతి, హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ గంగుల రాజిరెడ్డి, కాజీపేట కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ బస్కె ప్రణయ్ తదితరులు స్టాఫ్ రిపోర్టర్లు, నాయకులు పాల్గొన్నారు.



# యాది మరువని వెంకటాపూర్ పూర్వ విద్యార్థి అరవింద్

**సామాజికంగా మంత్రి సీతక్క స్ఫూర్తి**

**వెంకటాపూర్ విద్యార్థులకు ప్యాడ్‌లు**

**పెన్నులు, కాంపాస్, బుక్కులు పంపిణీ**

**విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి**

**యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దనసరి సూర్య**



*ములుగు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివిన 2009 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన దూడపాక అరవింద్ తన పాఠశాలను, గురువులను యాది మరువలేదు. తాను చదివిన పాఠశాలలోని నిరుపేద విద్యార్తులకు తన వంతుగా సహకారం అందించాలనే సంకల్పంతో విద్యార్థులకు పరీక్షా ప్యాడులు, పెన్నులు, నోటు పుస్తకాలు, కంపాస్ బాక్స్‌లు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. రాధిక అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క తనయుడు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య పాల్గొనగా ఆయన చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దనసరి సూర్య మాట్లాడుతూ తాను చదవిన పాఠశాలను మరువకుండా పేద విద్యార్థులకు తన స్వంత ఖర్చులతో విద్యార్థులకు ఉపయోగపడే వస్తువులను అందజేసిన దూడపాక అరవింద్ పలువురికి ఆదర్శ ప్రాయుడని అన్నారు. విద్యార్థులు ప్రైమరీ, హైస్కూలు స్థాయిలో పేద, ధనిక, కుల మత బేధాలు ఉండవని, ఆ వయస్సులో అందరూ సమానంగా భావిస్తారని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు నిరుపేద కుటుంబాలకు చెందిన వారని వారి అభ్యున్నతికి ఉపాధ్యాయులు కృషిచేయాలని ఆయన కోరారు. పదవ తరగతిలో విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని, ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు. ఎంతో కష్టపడి తమ పిల్లల భవిష్యత్తు గురించి కలలు కనే తల్లిదండ్రుల కలలను సాకారం చేసే దిశగా విద్యార్థులు చదువుకోవాలని అన్నారు. ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో విద్యా వ్యవస్థ పటిష్టానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. యూత్ కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షులు బానోతు రవిచందర్ మాట్లాడుతూ మంత్రి సీతక్క నిరంతర విద్యార్థి అని పదవ తరగతి వరకు చదివినప్పటికీ కష్టపడి పట్టుదలతో డిగ్రీ, ఎల్ఎల్‌బి వరకు చదివి, డాక్టరేట్ సాధించారని అన్నారు. ఎంతో కష్టపడి మామూలు వ్యక్తి నుండి మంత్రి గా ఎదిగిన సీతక్కను ప్రతి విద్యార్థి స్ఫూర్తిగా తీసుకోవాలని రవిచందర్ కోరారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బాదం ప్రవీణ్ మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలతో కూడిన విద్యను నేర్చుకోవాలని తెలిపారు, విద్యార్థులు బట్టి విధానం లో చదువుకుండా ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను అవగాహనతో నేర్చుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వెంకటాపూర్ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి, ములుగు ఎంపీటీసీ మావురపు తరుపతి రెడ్డి, సామాజిక కార్యకర్త, పూర్వ విద్యార్థి దూడపాక అరవింద్, ఉపాధ్యాయులు జనగాం బాబురావు, పెండ్యాల సలేంద్రం, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరపై వీడియో చిత్రీకరణ

**కెమెరా స్విచ్ ఆన్‌చేసి షూటింగ్ ప్రారంభించిన**

**ములుగు జిల్లా కళాకారుడు గోల్కొండ బుచ్చన్న**

*వెంకటాపూర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :*

ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం జాతరపై వీడియో సాంగ్ చిత్రీకరణ వెంకటాపూర్ మండలంలోని ఇంచంచెరువుపల్లి గ్రామంలో షూటింగ్ జరిగింది. ఈ వీడియో సాంగ్ షూటింగ్‌ను ములుగు జిల్లా కళాకారుడు గోల్కొండ బుచ్చన్న, రాగుల శంకర్‌లు కెమెరా స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర వైభవాన్ని గుర్తుచేస్తూ సీనియర్ రచయిత బొమ్మకంటి అర్జున్ గత 30 సంత్సరాల క్రితం రాసిన పాటను నూతన హంగులతో ఆధునిక మేడారం జాతర పాటను చూపించే ప్రయత్నం చేస్తున్నారు. పారునందుల ఈశ్వర్ ప్రసాద్ కొరియోగ్రఫీ చేస్తున్న ఈ పాటకు బంజార స్రవంతి యూ ట్యూబ్ ఛానల్ అధినేత స్రవంతి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇంచంచెరువు పల్లి గ్రామంలో రాత్రి జ గ్రామస్తులు ఆర్భాటంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుచ్చన్న మాట్లాడుతూ బంజార స్రవంతి యూట్యూబ్ ఛానల్ నుండి



ములుగు ప్రాంతంలో మొదటి సారిగా వస్తున్న మేడారం వీడియో సాంగ్ అతి త్వరలో మన ముందుకు రాబోతుందని తెలిపారు. గిరిజన సంస్కృతిని ప్రజలకు చూపించేందుకు వచ్చిన ఈ ఛానల్‌ను ప్రతి ఒక్కరు సబ్‌స్క్రైబ్ చేసుకొని ఆశీర్వదించాలని ఆయన కోరారు.

# మండలంలో స్పెషల్ ఆఫీసర్‌ల పరిపాలన

**-బాధ్యతలు చేపట్టిన ప్రత్యేక అధికారులు**

*మహాముత్తారం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త*

సర్పంచ్‌ల పదవీకాలం ముగిసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహాముత్తారం మండల పరిధిలోని 24గ్రామ పంచాయతీలకు 11మంది గెజిటెడ్ అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా శుక్రవారం వారు ప్రత్యేకాధికారులుగా బాధ్యతలు చేపట్టారు. మహాముత్తారం మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్ రావు, కనుకూనుర్ ప్రత్యేకాధికారిగా యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, రెడ్డిపల్లి, సింగంపల్లికి యం.శివరాజం, మాదారం, జీలపల్లికి సిహెచ్ యాకయ్య, మహబూబ్‌పల్లి యండి కమ్రుద్దీన్, నల్లగుంట మీనాజీపేటకు యం.శ్రీకాంత్, గండికామారం, నర్సింగాపూర్‌కు యం.శ్రీనివాస్ రావు, నిమ్మగూడెం, బోర్లగూడెంకు తాసీల్దార్ డి.శ్రీనివాస్, ములుగుపల్లి, పోలారంకు యం.రమేష్ బాబు, రేగులగూడెం, స్థంభంపల్లి(పికే), సింగారం డి.సందీప్, కొర్లకుంట, వజినేపల్లి, స్థంభంపల్లి(పిపి) కే.సతీష్, యామన్‌పల్లి, పెగడపల్లి, ప్రేమ్‌నగర్ గ్రామాలలో పదవీ బాధ్యతలు చేపట్టినట్లు యంపిడిఓ పెద్ది ఆంజనేయులు తెలిపారు. అంతకముందు జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారులు చేయవలసిన పనుల గురించి అవగాహన కల్పించారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు తగు సూచనలు ఇస్తారని జిల్లా కలెక్టర్ తెలిపినట్లు వారు పేర్కొన్నారు.




# ములుగు వార్త

## ఐలయ్య కుటుంబాన్ని పరామర్శించిన బిక్షపతి

**రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి**

**గౌడ ఐక్యవేదిక జేఏసీ జిల్లా చైర్మన్ బిక్షపతి గౌడ్**

*ములుగు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :*



ములుగు మండలం పత్తిపల్లి గ్రామానికి బుర్ర ఐలయ్య ఇటీవల ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుండి మరణించగా ఆయన కుటుంబాన్ని గౌడ ఐక్యవేదిక ములుగు జిల్లా చైర్మన్ ముంజాల బిక్షపతి శుక్రవారం పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కుల వృత్తినే జీవనాధారంగా చేసుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్న ఐలయ్య మృతితో భార్య ఇద్దరు కుమారులు వీధిన పడ్డారని అన్నారు. ఐలయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ జేఏసీ జిల్లా నాయకులు నాగపురి హరి గౌడ్, ములుగు మండల నాయకులు కూనూర్ సాగర్ గౌడ్, రమేష్ గౌడ్‌లు ఉన్నారు.

## మంత్రి తనయుడికి ఘన సన్మానం

*ములుగు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :*



పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తనయుడు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దనసరి సూర్యను వెంకటాపూర్ జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయ బృందం శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. పాఠశాల విద్యార్థులకు పరీక్షా ప్యాడులు, నోటు బుక్స్, పెన్నులు, కంపాస్ బాక్స్‌లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. రాధిక ఆధ్వర్యంలో సూర్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనగాం బాబురావు, పెండ్యాల సలేంద్రం, సాంబయ్య, జ్యోత్స్న, మహేష్, పీఈటి నాగేందర్, రికార్డు అసిస్టెంట్ సత్యం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## దళిత సమగ్రాభివృద్ధిపై చిత్తశుద్ధి లేని కేంద్ర బడ్జెట్

**-కేవిపిఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి గుర్రం దేవేందర్**

*కాటారం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో కుల వివక్ష వ్యతిరేఖ పోరాట సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంను ఇసునం మహేందర్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం దేవేందర్ హజరై మాట్లాడారు. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పారల్మెంట్‌లో ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంటు బడ్జెట్ దళితులకు అంకెల్లో పెరుగుదల ఖర్చులో తరుగుదలగా ఉందని, దళితుల సమగ్ర అభివృద్ధి పట్ల స్పష్టత లేదని కేవీపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం దేవేందర్ విమర్శించారు. సమావేశంలో సిహెచ్ చందు, కొలుగోరి స్వామి, కే.రాజయ్య, గట్టయ్య, రవీందర్, పొట్టయ్య, సంతోష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధి కొరకు ప్రజలు చైతన్యవంతులు కావాలి

### -సంక్షేమ సంఘం అధ్యక్షులు మాడ్గుల శ్రీనివాస్




*మిర్యాలగూడ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

సమాజ అభివృద్ధి కొరకు ప్రజలు చైతన్యవంతులు కావాలని షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షులు మాడ్గుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం 2024 డైరీ, క్యాలెండర్‌ను సంఘం ప్రధానకార్యదర్శి కొత్తపల్లి బాబురావు, కోశాధికారి బూరుగు జ్ఞానప్రకాష్, కవి గాయకులు, ఉపాధ్యాయులు రావిరాల అంజయ్యలతో కలిసి మిర్యాలగూడ డివిజన్ విద్యుత్ కార్యాలయంలో అవిష్కరించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుడిపాటి శ్రీరాములు, పేరపాక కృష్ణ, వల్లంపట్ల మధుబాబు, బిక్షం, రామచంద్రయ్య, శ్రీనివాస్, జెట్టి దాస్, బాలరాజు, విద్యుత్ ఉద్యోగులు తోట వెంకటేశ్వర్లు, టి.శ్రీనివాస్‌రావు, రవీందర్, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, విజయ్‌శేఖర్, సురేష్, భాస్కర్, గుడిపాటి కిరణ్, సిఎస్‌సి కిరణ్, ఏర్పుల వెంకన్న, సైదులు, తిరుపతయ్య, తుందు నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌ను నిషేదిద్దాంపర్యావరణాన్ని కాపాడుకుందాం

### మనం వెల్ఫేర్ సోసైటీ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ




*ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:*

మనం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మేడారం సమ్మక్క, సారలమ్మ మహా జాతరలో ప్లాస్టిక్‌ని నిషేదిద్దాం .. పర్యావరణాన్ని కాపాడుకుందామంటూ శుక్రవారం అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా

జెడ్పిహెచ్ఎస్ పాఠశాల మరియు ఏయుపిఎస్ బాయ్స్ ఆకులవారి ఘన్‌పూర్ విద్యార్థులచే జెడ్పిహెచ్ఎస్ పాఠశాల నుండి వై జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్లాస్టిక్‌ను నిషేదిద్దాం... పర్యావరణాన్ని కాపాడుకుందాం.. చెట్లను నాటుదాం కాలుషాన్యన్ని నివారిద్దాం, మనవత్వంతో మెలుగుదాం ఎదుటి వారికి సహాయపడుదాం అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మనం వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు చౌలం శ్రీనివాసరావు, జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సాంబశివరావు, సిఆర్‌పి సత్యారావు, ఉపాధ్యాయులు సుమన్, రాజేష్,రాజన్న, శంకర్, నాగరాజు, ఏయుపిఎస్ ప్రధానోపాధ్యాయులు సారయ్య మరియు ఉపాధ్యాయులు రాజు, రాములు, శ్రీను, సరళ, వాణిశ్రీ, సరస్వతి, మనోజ్ కుమార్ ,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధిహామీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:*



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవీర్భావ దినోత్స వ వేడుకలను ఆత్మకూరు మండల కేంద్రం కట్ట మైసమ్మ దేవాలయం వద్ద ఉపాధి హామీ కూలీలు, ఉద్యోగులు, సిబ్బంది సమక్షంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం కేక్ కట్ చేసి మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధి లేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న బడుగు, బలహీన వర్గాలను ఆదుకొనే లక్ష్యంతో ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నేడు గ్రామాభివృద్ధి, సంక్షేమంలో భాగస్వామ్యంక కావడం, ఉపాధి హామీ పథకం 19వ వసంతంలో అడుగుపెట్టడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నిరంజన్ వలీ, ఏపీఓ రమేష్, పంచాయతీ కార్యదర్శి ఆనంద్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలయ్యకు ఘనసన్మానం

*ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:*

శుక్రవారం కూరెళ్ల గ్రామంలో గ్రామ సర్పంచ్‌గా గత పది సంవత్స రాల నుండి కూరెళ్ళ గ్రామ ప్రజలకు సేవలు అందించిన భాషబోయిన ఉప్పలయ్య పదవి విరమణ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కూరెళ్ళ గ్రామ శాఖ ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఉప్పలయ్య మాట్లాడుతూ.. నన్ను 10 సంవత్స రాలు సర్పంచిగా ఎన్నుకొని నా మీద ఉంచిన బాధ్యతను సక్రమంగా నెరవేర్చి శుక్రవారం పదవి విరమణ చేసిన కూడా ఈ సర్పంచి పదవి లేకున్నా, నా విరమణ అనేది సర్పంచిగా మాత్రమే అని, నిరంతరం అన్ని వేళలా సదా కూరెళ్ళ గ్రామాభివృద్ధికి పాటు పడతానని, ఎప్పుడైనా మీ వెన్నంటి ఉంటానని భావోద్వేగంతో కూడిన మాటలు అన్నారు. పాలకవర్గాన్ని శాలువాలు జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. అధ్యక్షులు ఎరుకల స్వామి, గ్రామ శాఖ సెక్రెటరీ జనరల్ గడ్డం అశోక్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రమేష్, రైతుబంధు సమితి కోఆర్డినేర్ కొత్తోజు యశ్వంత్ కువ ార్, గణేష్, మండల విద్యార్థి విభాగం కార్యదర్శి కూరేళ్ల మణి కుమార్, బీఆర్ఎస్ నాయకులు ఐలయ్య పాండు, యాద మల్లయ్య, మోదిరెడ్డి, మోతే సదానంద రెడ్డి, నరేష్, హనుమంతుల కుమార్, శంకరయ్య, సురేష్, నవీన్ పాల్గొన్నారు.

# లక్ష్మినరసింహ వేణుగోపాలస్వామి ఆలయంలో గోమాత పూజ



*హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ శ్రీఆదివరాహలక్ష్మినరసింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రంలో శుక్రవారం పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని గోపూజ కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపి.లక్ష్మణ్‌రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, ముడుంబై మనోహరాచార్యులు పాల్గొనగా మంత్రిప్రగడ వంశీశరత్, కోట రమేష్, వెలిగిరెడ్డి వినీల్‌రెడ్డి, వేముల వంశీ నరేష్, రామిన శ్రీనివాస్, రామిని శోభన్, ఇమ్మడి రాములు,చిదిరి సాయిబాబా, జూలూరి సదానందం, ఉప్పు శ్రీనివాసరావు తదితరులు గోపూజ నిర వ్హహించిన వారిలో ఉన్నారు

# గ్రామ పంచాయితీలకు స్పెషల్ ఆఫీసర్ల నియామకం

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మండలంలోని పలు గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్లను పంచాయితీరాజ్ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా ఆదేశాల మేరకు వారిని నియ మిస్తూ జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు ఆదేశాలు జారీ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో తిరిగి కొత్త సర ్పంచ్ పాలకవర ్గం ఎన్నిక జరిగేంతవరకు అన్ని గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ల పరిపాలన ఇకనుంచి కొనసాగుతుంది. మండలంలోని అమరవరం, లింగగిరి గ్రామాలకు ఎంపిడివో పి.లావణ్య స్పెషల్ ఆఫీసర్‌గా, అంజలీపురం,శ్రీనివాసపురం గ్రామాలకు ఆర్‌డబ్లు ్యఎస్ ఏఈఈబి.శ్యామల, బూరుగడ్డ, కరకా ్జలయగూడెం గ్రామాలకు ఇరిగేషన్ ఏఈ తుమ్మల శ్రీనివాస్, గోపాలపురం, మర్రిగూడ గ్రామాలకు డిప్యూటి తహసిల్దార్ పోలె కమలాకర్ స్పెషల్ ఆఫీసర్లుగా, అలాగే లక ్ష్మవరం, వేపలసింగారం గ్రామాలకు వెటర్నరీ డాక్టర్ కొణతం శ్రీనివాసరెడ్డి, సీతారాంపురం గ్రామానికి వ్యవసాయాధికారి ఆర్.స్వప్నలు కొత్త సర్పంచ్‌లు ఎన్నికయ్యేంత వరకు స్పెషల్ ఆఫీసర్లుగా కొనసాగనున్నా రు.

## ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

# సర్వీస్ నెంబర్‌కు మొబైల్ నెంబర్ లింక్ చేసుకోవాలి

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*



మిర్యాలగూడ డివిజన్ పరిధిలో విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సర్వీస్‌నెంబర్‌కు మొబైల్‌నెంబర్ లింక్ చేసుకోవాలని మిర్యాలగూడ విద్యుత్ డిఈఈ వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం అయన మాట్లాడుతూ వినియోగదారులకు విద్యుత్ బిల్లు ఎప్పటికప్పుడు మెసేజ్ వస్తుందని, ఎప్పుడైనా విద్యుత్ సరఫరాలో సమస్య వచ్చినట్లయితే, మరమ్మతుల సమయంలో విద్యుత్ కోత వేళలు తదితర సమాచారం వినియోగదారుల ఫోన్‌నెంబర్‌కు నెంబర్‌కు మేసేజ్ ద్వారా ముందుస్తు సమాచారం తెలియజేయడం జరుగుతుందన్నారు. విద్యుత్ బిల్లు, చెల్లించాల్సి న గడువు తేదీ, చెల్లించిన వెంటనే ఫోన్‌కు మెసేజ్ వస్తుందన్నారు.

## బీరప్ప గొర్రెల పెంపకదారుల నూతన కమిటీ ఎన్నిక

*ఆలేరు ప్రభాతవార్త:*

ఆలేరు మండల కేంద్రం మందనపల్లి గ్రామంలో ఎన్నికల అధికారి ఎం.శ్రీనివాస్ చారి పర్యవేక్షణలో శుక్రవారం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. నూతన అధ్యక్షులుగా కడకంచి శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా నోముల బిక్షపతి, డైరెక్టర్లుగా కడకంచి రాజు, కడకంచి కృష్ణ, కడకంచి బీరయ్య, కడకంచి సాయి మల్లయ్య, కడకంచి సోమయ్య, నోముల నర్స మ్మ, నోముల యాదమ్మ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

## పొరుగర్జనను విజయవంతం చేయాలి

*ఆలేరు ప్రభాతవార్త:*



ఈనెల 29 ఇందిరా పార్కులో జరిగే పోరు గర్జనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆలేరు నియోజకవర్గం కో ఇన్చార్జ్ గ్యాదపాక మల్లేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆలేరు మండల కేంద్రం కొల్లూరు గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి కరపత్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పరిశుద్ధ కార్మికులను పర్మనెంట్ చేయాలని, డప్పు చెప్పు వృత్తి దారులకు రూ.5వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ గ్యాదపాక రమేష్, గ్యాదపాక మధ, యాదగిరి, శివ, పట్టేగూడెపు సుగుణ, కళ్యాణి, కవిత, అండాలు, దావీద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

*ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:*

ఆత్మకూరు(ఎం) మండలం కోరటికల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త చిన్నం బుచ్చయ్య అనారోగ్యంతో పరమపదించారు. వారి కుటుంబాన్ని గ్రామ తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ పరామర్శించి వారి కుటుంబానికి కెహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో వారి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరుకుడు బిందెల సైదులు, సెక్రటరీ జనరల్ చుంచు శ్రీనివాస్, కురుమ సంఘం అధ్యక్షులు చిన్నం యాదగిరి, కురుమ సంఘం మాజీ అధ్యక్షులు చిన్నం ఇస్తారి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎరుకల రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్ఎస్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జాబ్ మేళాలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

ప్రభాతవార్త-సుబేదారి:

హన్మకొండ జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ సేటడియంలో యువజన సర్వీసుల శాక, తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, శుక్లాలు హాజరైనారు. వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లా డుతూ హన్మకొండలో జాబ్ మేళా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ జాబ్ మేళాలో పాల్గొంటున్న 65పైగా కంపెనీలు సుమారు 5000 వరకు పైగా ఉద్యోగాలు కల్పించడం జరుగు తుదన్నారు. వివిధ కంపెనీలు ఉద్యోగ అవకాశాల కోసం సుదూర ప్రాంతా లకు వెళ్లకుండా స్థానికంగా ఇక్కడే విద్యావకాశాలు కల్పించడం జరుగు తుందన్నారు. యువతలో నైపుణ్యాలను వెతికి తీసేందుకు, యువతకు ప్రభుత్వ ప్రైవేట్ రంగ సంస్థల్లో స్థానికంగా పెద్ద సంఖ్యలో ఉపాధి కల్పించడం జరుగు తుంద న్నారు. యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యువతను ఆదుకోవడం కోసం ఇలాంటి మరిన్ని




జాబ్ మేళాలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని అన్నారు.

## మూలకు పడ్డ ఆసుపత్రి అంబులెన్స్

### వివాదాస్పదంగా మారిన పరిస్థితి

గూడూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

గూడూరు సిహెచ్‌సికి చెందిన డిఎంఎఫ్ అంబులెన్స్ మూలకు పడి ఉంటున్న తీరు వివాదాస్ప దమ వుతున్నది. వాహనం ఎదురుగా ఉండి కూడా దానిని ఉపయోగించలేని పరిస్థితి ఉండడంతో గొడవలకు దారి తీస్తున్నది. సిహెచ్‌సికి వచ్చే పేషంట్స్ కు అత్యవసర చికిత్స అవసరం ఉన్నప్పుడు వారి స్వంత ఖర్చుతో (డీజిల్‌కు) పట్టణ ప్రాంత పెద్దాసుపత్రులకు తర లించేందుకు అందుబాటులో ఉంచిన ఈ అంబులెన్స్ టైర్లు సరిగా లేవని పది రోజులుగా పక్కకు పెట్టి ఉంచారు. డిఎంఎఫ్ నిధులతో మూడేళ్ల క్రితం ఈ అంబులెన్స్ ను సిహెచ్‌సికి కేటాయించారు. అయితే దీని నిర్వహణ కొరకు నిధులు ఇవ్వడం లేదని, మరమ్మతులు వచ్చినపుడు ఇబ్బంది అవుతున్నదని ఆసుపత్రి వర్గాలు చెప్పడం గమనార్హం! సుమారుగా 108 అంబులెన్స్ లో ఉన్న సదుపాయాలతో ఉన్న ఈ అంబులెన్స్ నిర్వహణ విషయంలో ఈ మధ్య అనేక ఆరోపణలు కూడా తలెత్తుతున్నాయి. ఈ క్రమంలో గత నెల ఓ అత్యవసర చికిత్స అవసరం ఉన్న ఓ పేషంట్‌ను వరంగల్ తరలించే క్రమంలో అంబులెన్స్ లో ఆక్సి జన్ అందు బాటులో ఉంచని తీరుపై పేషంట్‌కు సంబం ధీకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఆ తర్వాత కొద్ది రోజులకే అంబులెన్స్ టైర్లలో ఒకటి పగిలిపోయిందని ఆసుపత్రి ప్రాంగణంలోనే దానిని పక్కకు పెట్టి ఉంచారు. మరమ్మతులు చేయించి లేదా కొత్త టైరు వేయించి దానిని ఉపయోగంలోకి తెచ్చే దిశగా చర్యలు చేపట్టలేదు. కాగా మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై వచ్చిన వారిని కూడా వరంగల్ తర లించేందుకు ప్రయత్నించినపుడు ఈ అంబు లెన్స్




పని చేయడం లేదని చెప్పడంతో పేషంట్ బంధువులు ఆసుపత్రి సిబ్బందితో గొడవ పడ్డారు. ఇదిలా ఉండగా తనకే ఆరు మాసాలుగా వేతనం లేదని పగిలిన టైరును అతికించి బాగు చేయించడానికి డబ్బులు తానెక్కడి నుండి తేవాలని దానిని నడిపే డ్రైవర్ ఆవేదన వ్యక్తం చేయడం కూడా గమనార్హం! ఇప్పటికైనా వైద్యశాఖ జిల్లా ఉన్నతాధికారులు ఈ అంబులెన్స్ నిర్వహణపై దృష్టి సారించి తగిన నిధులు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించిన డీఐఈవో

జనగామ టౌన్, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :

జనగామ జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు రెండవరోజైన శుక్రవారం డీఐఈవో బైరి శ్రీనివాస్ జిల్లాలో నిర్వహించిన పలు పరీక్షా కేంద్రాలను ఆయన సందర్శించి పరీక్షా నిర్వహణ తీరును పరిశీలించారు. జిల్లాలో గురువారం నుంచి మొదటి విడత ఫిబ్రవరి 1నుంచి 5వ తేదీ వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ ప్రారంభం కాగా, విద్యార్థిని విద్యార్థులు ఉదయం 9గంటలనుంచి 12గంటలకు నిర్వహించే జనరల్ పరీక్షకు 443మంది విద్యార్థులు హాజరు కావాల్సి న ఉండగా 435మంది విద్యార్థులు హాజర య్యారు. కాగా 8మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. అదేవిధంగా ఒకేషనల్‌కు పరీక్షలకు మొత్తం విద్యార్థులు 536మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 476మంది విద్యార్థులు హాజరు కాగా, 60మంది విద్యా ర్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల వరకు జరిగే పరీక్షలకు జనరల్ పరీక్షలకు హాజరు కావాల్సి న



విద్యార్థులు 337మంది కాగా, 330మంది విద్యార్థులు హాజరు కాగా, ఏడుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఒకేషనల్ పరీక్షకు 501మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 475మంది హాజరు కాగా, 26మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. ఈసందర్భంగా పరీక్షలు నిర్వహించిన కేంద్రాలు స్టేషన్‌ఘన్‌పూర్‌లోని సాయివివేకానంద ఒకేషనల్ జూనియర్ కాలేజీ, పలకుర్తిలోని టీఎస్‌డబ్ల్యుఆర్‌జెసీ సెంటర్లను డీఐఈవో బైరి శ్రీనివాస్ సందర్శించి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించారు.

## తహసీల్దార్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరించిన కలెక్టర్

కలెక్టరేట్ (మట్టేవాడ), ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :



తెలంగాణ తహసీల్దార్స్ అసోసి యేషన్ 2024 సంవత్సరం డైరీ, క్యాలె ండర్‌ను జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య శుక్ర వారం తన కార్యాలయంలో ఆవిష్క రించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ యంత్రాంగంలో కీలకమైన రెవెన్యూ శాఖ ఉద్యోగులు ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరవేసే విషయంలో అత్యంత కీలకంగా వ్యవహరించాలని సూచించారు. ఉద్యోగుల సమస్యలు తన దృష్టికి తీసుకవస్తే పరిష్కరి స్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర సహా అధ్యక్షులు బండి నాగేశ్వర్‌రావు, ఉపాధ్యక్షులు మహ్మద్ ఇక్బాల్ అహ్మద్, ఫణికుమార్, రాజేష్‌గౌడ్, రమేష్, కలెకటరేట్ ఏవో శ్రీకాంత్, సర్వేశ్వర్, రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విజ్ఞానదర్శిని వారిచే సైన్స్‌పై అవగాహన

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :



సుబేదారి మహిళా కళాశాలలో విజ్ఞాన దర్శిని వారిచే మూఢ నమ్మ కాలపై అవగాహన కార్యక్ర మాన్ని శుక్రవారం నిర్వహించి నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.బీఎస్ఎల్ సౌజన్య తెలిపారు. ఈ కార్యక్రమంలో విజ్ఞానదర్శిని వ్యవ స్థాపకులు ప్రముక హేతువాది టి.రమేష్ అతని బృందంతో కలిసి సైన్స్ యొక్క ఆవశ్యకతను కళ్లకు కట్టినట్లు ప్రయోగాత్మకంగా వివరించారు. ఇందులో భాగంగా చేతబడి, దిష్టితగలడం, దెయ్యాన్ని ప్రారదోలడం, మట్టిలో మంటను సృష్టించడం, నోటీనుంచి శివలింగం తీయడం, గాజు పెంకులపై నడవడం మొదలగు వాటిపై అవగాహన కల్పించి వారికి ఉన్న అపోహలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.కవిత, కళాశాల అధ్యాపకులు బోధనేతర సిబ్బంది, విద్యా ర్థులు పాల్గొన్నారు.

## పలు శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

ప్రభాతవార్త-సుబేదారి:




హన్మకొండ పట్టణం 9,10వ డివిజన్‌లో వైస్రాయ్ బార్ నుండి ఐకే ఫంక్షన్ హాల్ ఉరియాలో సిసి రోడ్లు, డ్రైన్ నిర్మాణం కొరకు 50 లక్షలు మరియు లక్ష్మీపురం సిసి రోడ్లు, నిర్మాణం కొరకు 30లక్షలు మరియు సైడ్ డ్రైన్ నిర్మాణం కొరకు 14లక్షలు కార్పొరేటర్ ఫండ్‌తో డివిజన్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను శుక్రవారం వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మరియు స్థానిక కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, చీకటి శారద ఆనంద్ పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం నియోజకవర్గంలోని మొట్టమొదటిసారిగా మా 9, 10వ డివిజన్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం చాలా సంతోషకరమని, అలాగే డివిజన్లో అనేక రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని, డివిజన్ అభివృద్ధి ఏకైక లక్ష్యమని, డివిజన్‌ని ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ నసీం జహాన్, డివిజన్ అధ్యక్షులు ఎస్.కుమార్ యాదవ్, మొహమ్మద్ జాఫర్, బంక సరళ, చీకటి శారద ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలి

### - భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:



అర్హులైన గ్రాడ్యుయేట్లు అందరూ గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకో వాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు కోరారు. ఈ మేరకు శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. వరంగల్- ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల (గ్రాడ్యుయేట్స్ )నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్ని కలలో ఓటరుగా నమోదు కోసం ఫాం 18లో దరఖాస్తు చేసుకో వాలన్నారు. జనరల్ ఓటు హక్కు ఉన్న (సాదారణ ఎన్నికల్లో ఓటరుగా నమోదైన మండలంలో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గతంలో గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓటరుగా నమోదై ఓటు హక్కు వినియో గించుకు న్నప్పటికి ఇప్పుడు ఆ ఓటరు జాబితా చెల్లదని, కొత్తది దరఖాస్తు చేసుకో వాలని సూచించారు. భూపాలపల్లి నియోజకవర్గంలో ఉన్న విజ్ఞులైన పట్టబద్రులు తప్పక ఎమ్మెల్సీ ఓటు హక్కును నమోదు చేసుకో వాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## ప్రత్యేక అధికారుల బాధ్యతల స్వీకరణ

నెల్లికుదురు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

ఇటీవల సర్పంచ్‌ల పదవికాలం ముగియడంతో సర్పంచ్‌ల స్థానంలో సర్పంచ్‌ల ఎన్నికలు నిర్వహించేంతవరకు ప్రత్యేక అధికారులను నియ మించిన విషయం విధితమే. కాగ శుక్రవారం మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి, రావిరాల గ్రామాల ప్రత్యేక అధికారిగా స్థానిక తహశీల్దార్ కోడి చింతల రాజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమకు ఉన్నటు వంటి బాధ్యతలతోపాటు రావిరాల. బ్రాహ్మణకొత్తపల్లి గ్రామాల అభివృద్ధిలో తాము శాయశక్తులా కృషిచేస్తామని, గ్రామ ప్రజలు సహక రించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి అశ్వని, ఫీల్డు అసిస్టెంట్ జెల్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# గత పాలకుల నిర్లక్ష్యంతోనే పరకాల పట్టణంలో అభివృద్ధి వెనకబడింది

**పరకాల పట్టణంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పర్యటన**

**దామెర చెరువు పనులు,డ్రైనేజీ,పారిశుధ్యంపై అసంతృప్తి**

*నడికూడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్త:*

గత పాలకుల నిర్లక్ష్యం వల్లే పరకాల పట్టణం అభివృద్ధి వెనకబడిపోయిందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు.పరకాల పట్టణం కేంద్రంలోని పలు వీదుల్లో,కాలనీలలోని ప్రజలు ఎదు ర్కోంటున్న సమస్యలను నేరుగా తెలుసు కోవడానికి శుక్రవారం ఉదయం నుండి సాయ ంత్రం వరకు పరకాల మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులు,ప్రజాప్రతినిదులు కాంగ్రేస్ పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పర్యటించారు.అంగడి బజారు మీదుగా కోర్టు నుండి పర్యటన ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి కొత్త మార్కెట్ బిల్డింగ్,దామెర చెరువు,మీనీ ట్యాంకును పరిశీలించారు.కుంకుమేశ్వర దేవాల యం వద్ద ఆటో స్టాండ్,బస్టాండ్ వద్ద చిరు వ్యాపా రస్తుల సమస్యలను అడిగి తెలుసు



కున్నారు.అక్కడి నుండి పరకాల పట్టణంలో పలు కాలనీల్లో పర్యటిస్తూ డ్రైనేజీ వ్యవస్థ,పలు సెంటర్లలో కల్వర్టు నిర్మాణ పనులు,రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించారు.దామెర చెరువు పనులు, డ్రైనేజీ, పారిశుద్యంపై అసంపూర్తి వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా కాలనీ వాసులతో ఆయన ముచ్చ టించారు. కాలనీ వాసులు ఎదుర్కోంటున్న సమస్యలు గత ప్రభుత్వంలో జరిగిన ఇబ్బం దులను వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మాట్లా డుతూ గత పాలకుల,అధికారుల నిర్లక్ష్యం వల్లే పరకాల పట్టణం అభివృద్దిలో వెనుక పడి పోయిందని అన్నారు.గెలుపు ఓటములు సహజ మని ప్రజలు ఒకసారి అవకాశం ఇచ్చినపుడు సమాజాన్ని,ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పని చేయాల్సిన అవసరం ఉందని ప్రజల సహకారంతో పరకాల పట్టణంలోని ప్రజల సమస్య లను పరిష్కరిస్తూ అభివృద్దిలో నగర స్థాయిలో పరకాల నిలిపేందుకు తాను సిద్దంగా ఉన్నానని, తాను రాజకీయాలకు అతీతంగా సామా జిక భాద్యతతో పని చేస్తానని పట్టణ అభివృద్దికి ప్రజలు,వివిద పార్టీల నాయకులు,



అధి కారులు సహకరించాలని కోరారు.పరకాల పట్టణ అభివృద్ధి లక్ష్యంగా ప్రజల, అధికారుల సహకారంతో ముందుకు వెళ్తానని అందుకు ఈ నెల 7 తేదీనా రెవెన్యూ, ఇరిగేషన్,మున్సి పాలిటీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పట్టణ అభివృద్దికి ప్రణాళిక రూపకల్పన చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిదులు, కాంగ్రేస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 16న దేశవ్యాప్త గ్రామీణ బందును జయప్రదం చేయండి

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరల కంటే తక్కువకు అమ్మడం వల్ల ఏట రైతులు రూపాయలు 4లక్షల కోట్లు నష్టపోతున్నారు. నేటికి పంటల ప్రణాళిక లేకపోవడంతో రైతులు పెట్టిన పెట్టుబడులు రాక అప్పులర తీరక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఎన్‌సిఆర్‌బి రిపోర్టు ప్రకారం ఏటా 10వేల మందికి పైగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వీటి నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. దేశవ్యాప్తంగా కౌలు రైతుల సంఖ్య పెరిగినప్పటికి వారికి రక్షణ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు ఫలితంగా దేశంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యల్లో సగానికి పైగా కౌలు రైతులే ఉన్నారు. బిజెపి ప్రభుత్వం అసునరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా కిసాన్‌మోర్చ ఐక్య కార్యచరణ కమిటీల పిలుపులో భాగంగా రైతులకు మద్దతుగా ప్రజలంతా భాగస్వామ్యులై ఈనెల 16న జరిగే గ్రామీణ




రైతుల బందును జయప్రదం చేయాలని జిల్లా రైతంగానికి ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం హనుమకొండ జిల్లా అద్యక్షులు ఊరటి అంశాలరెడ్డి, తోట చంద్రశేఖర్, తోట కుమారస్వామి, గాదె రాజేందర్, చింతాకుల మహేందర్, రవి, శ్రీనివాస్, మూల రాంబాబుగౌడ్ పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 16న దేశవ్యాప్త గ్రామీణ బందును జయప్రదం చేయండి

**-వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

*కలెక్టరేట్ (మట్టేవాడ), ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :*

జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య కోరారు. పిల్లల్లో నులిపురుగులను నివారించేందుకు ఈనెల 12నుంచి 14వ తేదీ వరకు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమంపై ఏర్పాటు చేసిన జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నులి పురుగులు ఉన్నట్లయితే రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలిలేక పోవడం, కడుపునొప్పి వంటి వాటితో బాధపడుతారని అన్నారు. జిల్లాలో ఒక సంవత్సరం నుంచి 19సంవత్సరాల లోపు వయసుకలిగిన 1,90,718 మంది అంగన్‌వాడి సెంటర్లలో, ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాటవాలలో, జూనియర్ కళాశాలలో, ప్రైవేటు స్కూల్స్, కాలేజీలలో పిల్లలను గుర్తించడం జరిగిందని, వీరందరికి జాతీయ నులిపురుగుల దినోత్సవం రోజున ఆల్బెండజోల్ మాత్రలు ప్రణాళికబద్దంగా అందించాలని తెలిపారు. జిల్లాలో 1810ప్రభుత్వ, ప్రైవేటు పాటశాలలో కళాశాలలు, సంక్షేమ వసతిగృహాలలో 1,90,718మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు అందించనున్నట్లు తెలిపారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం విజయవంతం



చేయడానికి విద్య, వైద్య, ఐసీడీఎస్, వాలంటీర్ ఆర్గనైజేషన్‌తోపాటు సంబంధిత డిపార్ట్మెంట్‌లు కోఆర్డినేషన్‌గా పనిచేయాలన్నారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ, సీఈవో జడ్పీ రాంరెడ్డి, అడిషనల్ డీఎం హెచ్‌వో డిప్యూటీ డీఎంహెచ్‌వో, డబ్ల్యుహెచ్‌వో కన్సల్టెంట్, విద్యాశాఖ డీఆర్‌డీప, డిస్టిక్‌వెల్ఫేర్ ఆఫీసర్, మెప్మా డిప్యూటీ డైరెక్టర్, సోషల్‌వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్, ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్, మైనార్టీ వెల్ఫేర్ ఆర్‌డబ్ల్యుఎస్, ఐఎంప అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

*నర్సంపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త*

నర్సంపేటలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించి రూ.70 కోట్ల అంచనా భవన నిర్మాణ అంచనా వ్యయంతో 250 పడకల సామార్థ్యంతో నిర్మిస్తున్న ఇట్టి ఆసుపత్రి నిర్మాణ పనులు దాదాపు 80 శాతం పూర్తి అయ్యాయని కొనసాగుతున్న ఫినీషింగ్ పనులు త్వరితంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ కలెక్టర్ వైద్య కళాశాల భవన నిర్మాణానికి 9 ఎకరాల స్థలాన్ని కేటాయించనున్న స్థలాన్ని కూడా పరిశీలించిన కలెక్టర్ ఆసుపత్రిలో వివిధ విభాగాలు ఏ ప్రాంతాల్లో ఉండాలో సూచించి నమూనా(ప్లాన్)ను కలెక్టర్ పరిశీలించారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి డీఎంహెచ్‌వో వెంకట రమణ, నర్సంపేట, డీసీహె చ్ఎస్ గోపాల్, మహబూ బాబాద్ వైద్య కళా శాల ప్రినిపాల్ కిషన్, సత్య నారాయణ పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

## ఇసుక ట్రాక్టర్ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**నిబంధన ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**వరంగల్ ట్రాఫిక్ ఏసిపి భోజరాజు**

*పోచమ్మ మైదాన్,ప్రభాతవార్త*



వరంగల్ మహానగరం 13, 22 డివిజన్‌లోని దేశాయిపేట రోడ్డు, వడ్డేపల్లి చెరువు వదనద విచ్చలవిడిగా రోడ్లపైనే ఇసుక ట్రాక్టర్లను నిలుపుతూ ట్రాఫిక్ ని బంధనలు ఏమాత్రం పాటించకుండా ప్రజలకు, ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారని ఫిర్యాదు అందాయి. రోడ్డు ప్రమాదాలు నివారించడంలో భాగంగా వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసిపి భోజరాజు నేతృత్వంలో వరంగల్ సిఐ వెంకన్న శుక్రవారం సికెం కళాశాల నుండి దేశాయిపేట రోడ్డు పైన ఇసుక ట్రాక్టర్ డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. వాహనాల వేగాన్ని నియంత్రించుట, రోడ్డుపై ఇసుక పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, దాని వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలకు కారణం కాకూడదని, తమ ట్రాక్టర్లను చిన్నవడ్డేపల్లి చెరువు దగ్గర మాత్రమే పూర్తిగా రోడ్డు పక్కన నిలుపుకోవాలని హెచ్చరించారు. ప్రమాదాలు అరికట్టడంలో భాగంగా వరంగల్ ట్రాఫిక్ పోలీసులు తీసుకునే చర్యలకు ప్రజలంతా సహకరించాలని సిఐ వెంకన్న విజ్ఞప్తి చేశారు

## మీలో ఒకడిని ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటా

**రాజకీయాల్లో ఓటమి, గెలుపు సహజం**

**అధికారం కాదు.. ప్రజా క్షేమమే ముఖ్యం**

**మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

*పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త*

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని బిఆర్‌ఎస్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన బిఆర్‌ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిధిగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీ యాల్లో గెలుపు, ఓటమిలు శాశ్వత కాదని, నాయకులు, కార్యకర్తలు ఎవరూ కూడా ఓడిపోయామని దిగులు చెందకుండా ధైర్యంగా ప్రజా క్షేత్రంలో ప్రజా సంక్షేమాన్ని పెట్టుకుని ముందుకు నడవాలన్నారు. మీకు ఏ చిన్న ఆపద వచ్చినా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీలు 100 రోజుల్లో ప్రవేశ పెట్టకపోతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజా క్షేత్రంలో ప్రజల తరుపున నిలదీస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, డివిజన్ అధ్యక్షుడు పగడాల సతీష్, ముఖ్య నాయకులు, మహిళా నాయకు రాళ్ల, కార్యకర్తలు పాల్గొన్నారు.



జనగామ వార్త



# ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా

**- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

*బచ్చన్నపేట, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :*



ప్రజాసంక్షేమమే ధ్యేయంగా జనగామ నియోజకవర్గ అభివృద్ధికోసం పనిచేస్తానని, అనునిత్యం ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఓపెన్ జిమ్‌తోపాటు సీసీటీవి కెమెరాలను, బాలవికాస్ వాటర్‌ప్లాంట్‌ను శుక్రవారం జడ్పీచైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మీ, ఎంపీపీ భావండ్ల నాగజ్యోతితో కలిసి ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామసర్పంచ్ తాతిరెడ్డి భవాని శశిధర్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులను అభినందించారు. తనను నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలిపించిన నాగిరెడ్డిపల్లి గ్రామప్రజలకు పాదాభివందనాలు తెలిపారు. అదేవిధంగా రైతుబంధు మాజీ మండల అధ్యక్షుడు చల్ల శ్రీనివాస్‌రెడ్డి కరెంటు ఆదా చేయడానికి 30లక్షలతో కూడినటువంటి కెపాసిటర్లను రైతులకు అందించినందున ఎమ్మెల్యే అభినందించారు. పాడిరైతులకు పాలబిల్లు అందడం లేదని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకరాగా అధికారులతో మాట్లాడి ఇప్పిస్తానని వారికి హామీ ఇచ్చారు. అదేవిధంగా నీలిమ ఆస్పత్రిలో గడిచిన మూడునెలలతోపాటు ఐదు సంవత్సరాల వరకు నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన చికిత్స అందచేయడం జరుగుతుందన్నారు. ఐదేళ్లపాటు తనకు వచ్చే నెలసరి జీతాన్ని నియోజకవర్గంలోని పేద ప్రజలకోసం ఖర్చుచేస్తానన్నారు. యాసంగి పంటలకు జనగామ నియోజకవర్గానికి ఎగువనున్న తపాస్‌పల్లిరిజర్వాయర్ నుంచి వెల్దండ, కన్నెమైనగూడెం, హనుమంతాపూర్ డ్యామ్‌లను నింపుతూ రైతులు పంటనష్టపోకుండా నీరు అందించడానికి ముగ్గురు మంత్రలతో మాట్లాడినట్లు తెలిపారు. అధికారులతో మాట్లాడి చెరువులను నింపి పంటలను ఎండిపోకుండా చూస్తానన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బొడిగం చంద్రారెడినడ, కోఆప్షన్ సభ్యుడు షబ్బీర్, నరెడ్ల బాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి, కోనేటిస్వామి, కర్నాల వేణు, నాయకులు సిద్దిరాంరెడ్డి, అజీమ్, గోవర్ధన్‌రెడ్డి, బాలరాజు, ఉపేందర్‌రెడ్డి, సిద్దారెడ్డి, శివకుమార్, మల్లేశ్ పాల్గొన్నారు.

## గడ్డం సమ్మయ్యను సన్మానించిన మందకృష్ణ మాదిగ

*దేవరుప్పుల, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్య ఇటీవల పద్మశ్రీ పురస్కారాలకు ఎంపికైన సందర్భంగా శుక్రవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ సమ్మయ్య స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. చిందు యక్షగాన కళారూపాలలో సమ్మయ్య కృషిని ప్రతిభను ప్రశంసిస్తూ వారితో కాసేపు ముచ్చటిస్తు ప్రత్యేక అభినందనలు తెలిపారు. దళిత జాతికే వన్నెతెచ్చిన గడ్డం సమ్మయ్యను చూస్తే ఎంతో గర్వంగా ఉందని కొనియాడారు. కళాకారులను, కళారూపాలను గుర్తించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళలతోపాటు కళాకారులను కాపాడుకోవాలని వారి కుటుంబాలను ఆదుకోవాలని మందకృష్ణ మాదిగ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గడ్డం సమ్మయ్య కళాబృందం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పడమటింటి నరసింహులు, ప్రజాసంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పంచాయతీలకు స్పెషలాఫీసర్ల నియామకం

*జనగామ రూరల్, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :*



జనగామ మండలకేంద్రంలో సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో మండలానికి ఏడుగురు ప్రత్యేక అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని 21గ్రామపంచాయతీలకు గాను పాలన సౌలభ్యంకోసం ఏడు క్లస్టర్లుగా గుర్తించి ఏడుగురు మంది ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని 21గ్రామాలకు ప్రత్యేక అధికారులుగా వడ్లకొండ, గానుగుపహాడ్, వెంకిర్యాలకు తహసీల్దార్ వెంకన్న, యశ్వంతాపూర్, పెంబర్తి, ఎల్లంల గ్రామాలకు ఎంపీడీవో వి.రాజాత్రివిక్రమ్, శామీర్‌పేట, పసరమడ్ల, సిద్దెంకి గ్రామాలకు ఎంపీవో యు.సంపత్‌కుమార్, పెద్దరామన్‌చర్ల, ఓబుల్‌కేశ్వాపూర్, పెద్దపహాడ్ గ్రామాలకు పీఆర్ ఏఈ బి.శ్రీనివాసులు, చీటకోడూరు, చౌడారం, మరిగడి గ్రామాలకు డిప్యూటీ తహసీల్దార్ జగన్, పెద్దతండా(ఎం), ఎర్రగొల్లపహాడ్, పెద్దతండా(వై) గ్రామాలకు మండల వ్యవసాయాధికారి ఎస్.కరుణాకర్, గోపరాజుపల్లి, ఎర్రకుంటతండా, అడవికేశ్వాపూర్ గ్రామాలకు ఏఈఈ ఎ.రాజేశ్‌లను నియమిస్తూ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఉత్తర్వులు జారీచేశారు.

## గ్రామపంచాయతీకి బహుకరణ

*తరిగొప్పుల, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :*



మండలపరిధిలోని కొత్తతండా గ్రామపంచాయతీకి కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బానోతు రమేష్ శుక్రవారం గ్రామ ప్రజల సౌకర్యార్థం రెండుటేబుళ్లు, పది కుర్చీలు బహుకరణ చేశారు. కరోనా మహమ్మారి కష్టకాలంలో కూడా ఆహార దినుసులు అందచేసి బాసటగా నిలిచారని, సేవాధృక్పథంతో ఇంకా ముందుకు వెళ్తూ అందరికి ఆదర్శంగా నిలువాలని పలువురు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేకాధికారి మిస్బా ఆలం, కార్యదర్శి అంతగళ్ల కుమార్, మాజీ చంద్రు, గుగులోతు శంకర్, రాజశేఖర్, లావణ్య యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## జీపీలకు స్పెషలాఫీసర్ల నియామకం

*పాలకుర్తి, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :*

మండలంలోని 36గ్రామపంచాయతీలకు గాను పాలన సౌలభ్యంకోసం 13క్లస్టర్లుగా గుర్తించి 13మంది ప్రత్యేక అధికారులను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులుజారీచేశారు. మండలంలోని 36గ్రామాలకు ప్రత్యేక అధికారులుగా అయ్యంగారిపల్లి, పాలకుర్తి లకు జిల్లా మహిలా శిశుసంక్షేమ శాఖ అధికారి జయంతి, బిక్యానాయక్‌తండా, మల్లంపల్లి, హట్యాతండాలకు ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ నాగుల ప్రశాంతి, బొమ్మెర, రాఘవాపురం, కిష్టాపురంతండాలకు ఆర్ అండ్ బి డీఈ జీవన్‌కుమార్, చీమలబావి తండా విస్నూర్, మైలారం గ్రామాలకు ఐసీడీఎస్ ఏఈ శశిధర్, చెన్నూరు, మంచుప్పుల, గుడికుంటతండాలకు ఐసీడీఎస డీఈ జి.గోపాల్, దర్దెపల్లి, టీఎస్‌కె తండా, పెద్దతండా కు తహసీల్దార్ వెంకటేశం, దుబ్బతండా ఎస్సీ, తొర్రూరు, శాతాపురం గ్రామాలకు ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ సంధ్య, ఈరవెన్ను, కోతులబాద్, నర్సింగాపురం తండాలకు వ్యవసాయశాఖ ఏడీ అజ్మీర పరశురాంనాయక్, గూడూరు, గోపాలపురం, తిరుమలగిరి గ్రామాలకు ఎంపీడీవో వనపర్తి అశోక్‌కుమార్, హరిజనకాలనీ, లక్ష్మీనారాయణపురం, తీగారం గ్రామాలకు పీఆర్ ఏఈ శ్రీనివాసులు, పెద్దతండా బి, కొండాపురం గ్రామాలకు నీటిపారుదల శాఖ ఏఈ సుమంత్, సిరిసన్నగూడెం, వల్మిడి, ముత్తారం గ్రామాలకు ఎంపీఓ రవికుమార్, వావిలాల, నారబోయినగూడెం గ్రామాలకు పీఆర్ డీఈ పి.రామలింగచారిలను నియమిస్తూ కలెక్టర్ శివలింగయ్య ఉత్తర్వులు జారీచేశారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు సహకరించాలి

*దేవరుప్పుల, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :*

మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజలు సహకరించాలని దేవరుప్పుల ఎస్ఐ శ్రావణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని ప్రధాన చౌరస్తా ప్రాంగణంలో గంజాయి మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని, ముందుగానే పసగట్టి నిర్మూలిస్తే బాగుంటుందని తెలిపారు. గంజాయి, గుట్కావంటి మత్తు పదార్థాలు దిగుమతి చేసుకునే వారిపై నిఘాపెట్టి సమాచారం ఇస్తే చర్యలు తీసుకుంటామన్నారు. యువత మత్తుకు అలవాటుపడకుండా తల్లిదండ్రులతోపాటు గ్రామాల్లో పెద్దలు ప్రజాప్రతినిధులు తమ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. మత్తుపదార్థాల నిర్మూలనకు అందరి కృఇ అవసరమని గంజాయి అమ్మకం, అక్రమ రవాణాకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. మత్తుకు బానిసగా మారిన యువతను టార్గెట్ చేసుకున్న గంజాయి మాఫీయా చివరకు వారినే ఏజెంట్లుగా మార్చి చాపకింద నీరులా తన సామ్రాజ్యాన్ని విస్తరింప చేసుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సదానందం, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్, పోలీస్ కానిస్టేబుళ్లు మసూద్, భాస్కర్, గ్రామ ప్రజలు, యువత పాల్గొన్నారు.



## గ్రామాల ప్రత్యేక అధికారులు

*తరిగొప్పుల, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :*

మండలంలోని అన్ని గ్రామాల్లో సర్పంచ్ పదవీకాలం ముగియడంతో ప్రత్యేకాధికారుల పాలనను ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ శివలింగయ్య ఉత్తర్వులు జారీచేశారు. ఈమేరకు ఇన్‌చార్జి ఎంపీడీవో ఆలేటి దేవేందర్‌రెడ్డి ఆధ్వరనయంలో మండలంలోని అన్ని గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్లను కేటాయించారు. బొంతగట్టునాగారం, బొత్తలపర్రె, భోజ్యతండా గ్రామాలకు ఎమ్మార్వో ఎం.కిష్టయ్య, తరిగొప్పులకు మత్స్యశాఖ అధికారి బి.నాగులు, కొత్తతండా, జాలుబాయ్ గ్రామాలకు ఎంపీవో ఆలం, అక్కరాజుపల్లి, పోతారం, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, మాన్సింగ్‌తడా వాచ్యతండా, పీఆర్‌ఏఈ ఎన్.బాబురావు, సోలిపూర్, అంకుశాపూర్‌కు మిషన్‌భగీరథ ఎంబీ ఏఈఈ నాగరాజును, నర్సాపూర్, మరియాపురంకు ఇరిగేషన్ ఏఈఈ శశికళను, అబ్దుల్‌నాగారంకు వెటర్నరీ డాక్టర్ ప్రియాంకను కేటాయించినట్లు ఎంపీడీవో తెలిపారు.

## వృక్షాలను సంరక్షించాలి

*తరిగొప్పుల, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :*



వృక్షాలను సంరక్షించి పర్యావరణ సమతుల్యానికి దోహదపడాలని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రజలకు పిలుపునిచ్చారు. తరిగొప్పుల మండలం రూప్లాతండాలోని నర్సరీ వద్ద శుక్రవారం రోజున టీఎస్ఎస్ కళాకారులు కళాజాత నిర్వహించారు. మొక్కలు విరివిగా నాటి వృక్షాలుగా తీర్చిదిద్దాలని ప్రజలను కోరారు. అలాగే సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల గురించి పాటల రూపంలో ప్రజలకు వివరించారు. ప్రభుత్వం మహిళలకు, రైతులకు, నిరుద్యోగులకు భద్రత కల్పించేందుకు గొప్ప పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని, ఆరోగ్యశ్రీలో పదిలక్షల వరకు వెసలుబాటు కల్పించిందన్నారు. కార్యక్రమంలో టీంలీడర్ గడిపె బాలయ్య, కళాకారులు గద్దర్ సాంబయ్య, తిప్పర్తి శ్రీనివాసులు, బావండ్లపల్లి చిరంజీవి, ముక్కెర సంపత్‌కుమార్, ఎడవల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

*బచ్చన్నపేట, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :*

మండలంలోని కొన్నె గ్రామాభివృద్ధికి సహకరించాలని కొన్నె గ్రామ బీఆర్ఎస్‌నాయకులు కోడూరు శివకుమార్‌గౌడ్ శుక్రవారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. కొన్నె గ్రామాన్ని అభివృద్ధి చేయాలని, అలాగే త్వరలో నూతన జిమ్ ప్రారంభోతనసవానికి రావాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షులు కొప్పురపు సిద్దారెడ్డి, వేముల లక్ష్మణ్‌గౌడ్, రామాంజనేయులు, శ్రీనివాస్, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

# పలు విజయాలతో ఆదర్శంగా నిలుస్తున్న ఉప్పరపల్లి పాఠశాల

చెన్నారావుపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

పోటీ పరీక్షలు, క్రీడారంగాలు, వార్షిక పరీక్షలు అనే తేడా లేకుండా ఉప్పరపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల జిల్లాలోనే ఆదర్శంగా నిలుస్తుందని జిల్లా విద్యాశాఖాధికారిని వాసంతి అన్నారు. ఇటీవలే వీర్‌గాధ 3.0 విజేతలైన విద్యార్థిని కీర్తి ప్రసన్న, గైడ్ టూచర్ కే.మాధవిలకు శుక్రవారం పాఠశాల హెచ్ఎం జయ అధ్యక్షతన సన్మానం, అభినందన సభ ఏర్పాటు చేశారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఈవో వాసంతి విద్యార్థులతో పాటు ఉపాధ్యాయురాలును శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ పాఠశాలలు, గ్రామాన్ని,



విద్యార్థులను ఉపాధ్యాయులను చూస్తుంటే తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంత పాఠశాలను డిల్లీ స్థాయికి తీసుకెళ్లడం ఎంతో గర్వకారణమన్నారు. ఇలాంటి వారిని తోటి విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్తే ఎన్నో విజయాలు సాధించవచ్చన్నారు. ఇందుకు ప్రోత్సహించిన గైడ్ టీచర్ మాధవిని ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో పాఠశాల రానున్న రోజుల్లో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీడీవో ఫ్లోరెన్స్, జిల్లా సైన్స్ అధికారి డా.కట్ల శ్రీనివాస్, స్పెక్టోరియల్ అధికారి వాడపల్లి సుధీర్‌బాబు, పరీక్షల బోర్డు కార్యదర్శి కృష్ణమూర్తి మండల నోడల్ ఆఫీసర్ సరళ, కాంప్లెక్ హెచ్ఎం పాపమ్మ, సలీమ్, రవీందర్, ప్రభాకర్‌రావు, ఉమారాణి తదితరులు పాల్గొనగా సమన్వయ కర్తగా జిల్లా రిసోర్స్ పర్సన్ పిన్నింటి బాలాజీరావు వ్యవహరించారు.

## గ్రామస్తుల సహకారం ఎన్నటికి మరిచిపోలేము

చెన్నారావుపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

ఐదు సంవత్సరాల పాటు గ్రామస్తులు తమకు అందించిన సహకారం ప్రోత్సాహాన్ని ఎన్నటికి మరిచిపోలేమని అక్కల్‌చెడ గ్రామ తాజా మాజీ సర్పంచ్ తూటి పావని అన్నారు. ఐదు సంవత్సరాల పదవీకాలం పూర్తికావడంతో సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్ బానోతు వీరన్ననాయక్ వార్డు సభ్యులకు శుక్రవారం ఘనంగా వీడ్కోల సన్మానం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. పాలకవర్గ సభ్యులతో పాటు పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, పారిశుద్ధ్య కార్మికులు కరెడ్ల రాజు, భోనగిరి స్వామి, శేఖర్‌లను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాలం చూస్తుండగానే పూర్తయిందన్నారు. ప్రభుత్వ సహకారం, ఎమ్మెల్యే ప్రోత్సాహం లేకున్నా తాము ఛాయశక్తులా పనిచేశామన్నారు. పదవులు ఉన్నా లేకున్నా తాము ఎప్పుడు ప్రజల వెంటే ఉంటామన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ముందుకు వెళతామన్నారు. తమకు సహకరించిన గ్రామస్తులందరికి మరోసారి పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పులుచేరు రాజేందర్, పాఠశాల కమిటీ చైర్మన్ ఒంటరి అనిత, వార్డు సభ్యులు, నాయకులు భూక్య సురేష్, బొంత సురేష్, బాదావత్ వేణునాయక్, ముత్యం భద్రయ్య, పెద్దమ్మల రాజేందర్, లావుడ్య వెంకన్న, కర్ణాకర్‌రెడ్డి, శోభన్, మాలోతు బీమా, భూక్య రాజు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిలుక రామక్క తదితరులు ఉన్నారు.



## మార్కండేయ కాలనీ అభివృద్ధికి కృషి : పెండెం రామానంద్

నర్సంపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



నర్సంపేట మార్కండేయ కాలనీలో డెవలప్మెంట్ సొసైటీ కార్యాలయాన్ని పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెండెం రామానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రామానంద్ మాట్లాడుతూ మార్కండెయ కాలనీకి విశిష్ట చరిత్ర ఉందని, ఎంతోమంది పోరాటాల ఫలితంగా కాలనీ అభివృద్ధి చెందిందని అన్నారు. రానున్న రోజుల్లో కాలనీ అభివృద్ధికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారం పూర్తిగా ఉంటుందని హామీ ఇచ్చారు. గతంతో పోలీస్తే ప్రస్తుతం నూతన కమిటీ ఆధ్వర్యంలో కాలనీ అభివృద్ధి చెందిందని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిధులతో మార్కండేయ కాలనీ పై దృష్టి పెట్టి అభివృద్ధికి పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బాల్నే సర్వేశం, అధ్యక్షులు పెండెం శివానంద్, కార్యదర్శి బాల్నె సుభాష్, కోశాధికారి కూరపాటి మాణిక్యరావు, ఉపాధ్యక్షుడు ఆడెపు కొమ్మాలు, ముఖ్య సలహాదారులు పర్శ శ్రీధర్, జడల శ్రీనివాస్, గొల్లపల్లి మల్లేషం, మాటేటి శ్రీధర్, అందె సాంబయ్య, మహిళా సంఘం వెల్దండి స్వరూప, గాజుల విమల, కోదాటి అనిత, యువజన సంఘం బాద్యులు శ్రీరామకోటి, కోదాటి, గోపాలకృష్ణ, బేతి కనకయ్యతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

# మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోరబోయిన కుమారస్వామి**

నర్సంపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

రాభోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోరబోయిన కుమారస్వామి అన్నారు. శుక్రవారం సీపీఎం పార్టీ నర్సంపేట మండల కమిటీ సమావేశం నర్సంపేట పార్టీ కార్యాలయంలో బుర్రి అంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సభ్యులు కోరబోయిన కుమారస్వామి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా దేశాన్ని




పాలిస్తున్న నరేంద్రమోడి నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం దేశ సంపదను కారుచౌకగా కార్పొరేట్ మిత్రులైన ఆధాని అంబానీలకు దోచి పెడుతూ ప్రజలపై విపరీతమైన బారులు మోపుతున్నాడని అన్నారు. అధికారంలోకి వచ్చే ముందు దేశంలో నిరుద్యోగ సమస్యను తగ్గిస్తానని, ప్రతీ సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామి ఇచ్చి ఉద్యోగాలు కల్పించకపోగా ఉన్న ఉద్యోగాలను ఊడపీకి ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటు పరం చేశాడని, నిత్యవసర వస్తువుల ధరలు పెరగడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ సమావేశంలో సీపీఎం మండల నాయకులూ కే.శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌కే.అన్వర్, కత్తి కాటయ్య, పెండ్యాల సారయ్య, కమతం వెంకటేశ్వర్లు, రాజులపాటి సూరయ్య, భసిక మొగిళి, రుద్రారపు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## గ్రామాల వారిగా ప్రత్యేకాధికారులు వీరే

చెన్నారావుపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

గ్రామపంచాయతీల వారిగా ప్రత్యేకాధికారుల నియామకం పూర్తి అయినట్లు ఎంపిడివో భారతి తెలిపారు. డిసెంబర్ 31తో సర్పంచ్‌ల పదవికాలం పూర్తి అయిన విషయం తెలిసిందే. ప్రభుత్వ ఆదేశాలు, జిల్లా కలెక్టర్ సూచనల మేరకు గ్రామాలను మూడు క్లస్టర్ల చొప్పున విభజించి ప్రత్యేకాధికారులను నియమించామన్నారు. వీరంతా ఈ నెల 2 నుండి తిరిగి గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగేంత వరకు ప్రత్యేకాధికారులుగా కొనసాగుతారన్నారు. వారి వివరాలు ఇలా ఉన్నాయి. పదహారుచింతల్‌తండా, ధర్మతండా, పుల్లయ్యబోడుతండాలకు ప్రత్యేకాధికారిని ఐసిడిఎస్ ఏసీడీపీవో పి.విద్య, అమీనాబాద్, పత్తినాయక్ తండా, తోపనగడ్డతండాలకు నీటిపారుదల శాఖ ఏఈ సురేష్ చెన్నారావుపేట పాతముగ్ధుంపురం, జోజిపేటనారాయణతండా గ్రామాలకు తహసీల్దార్ ఫణికుమార్, గొల్లబామతండా, జల్లి, సూర్యపేటతండాలకు పశువైద్యా ధికారి డాక్టర్ మాంజిలాల్, కోనాపురం, అక్కల్‌చెడ, కాల్‌నాయక్ తండాలకు పశువైద్యాధికారి డాక్టర్ రాధిక, లింగగిరి, కందిగడ్డతండా, బాపునగర్, శంకరంతండాలకు ఆర్‌డబ్ల్యూఎస్ మంగిని యానాయక్, పాపయ్యపేట, అమృతండా, బోజర్వులకు మిషన్‌భగీరథ డీఈ ఎం.ప్రదీప్‌కుమార్, తిమ్మరాయినిపహాడ్, గొల్లపల్లి, ఖాదర్‌పేటకు ఎంపివో శ్రీధర్‌రాజు, ఉప్పరపల్లి, జీడిగడ్డతండా, లింగాపురంకు ఎంపిడివో భారతిలు ప్రత్యేకాధికారులుగా పనిచేయనున్నారు.

## మోడల్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

చెన్నారావుపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

మోడల్ పాఠశాలలో ప్రవేశం పొందేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అమీనాబాద్ మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసన్న తెలిపారు. 6వ తరగతిలో వంద సీట్లకు 7, 8, 9, 10వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఆన్‌లైన్ మీ సేవా కేంద్రాల వద్ద ఈ నెల 22 వరకు దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మాలమహానాడు జిల్లా అధ్యక్షుడికి పరామర్శ

చెన్నారావుపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు సదు నర్సింగరావ ుతో పాటు బాధిత కుటుంబాన్ని పలువురు పరామర్శిం చారు. చెన్నారావుపేట గ్రామ శివారు రాజీవ్‌నగర్ కాలనికి చెందిన నర్సింగరావు సోదరుడు సాదు చిరంజీవి ఇటీవలే మృతిచెందిన విషయం తెలిసిందే. ఈమేరకు మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కోతి విష్ణు ఆధ్వర్యంలో గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన మృతిపట్ల విచారం వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో ప్రభుత్వ న్యాయవాది మోటూరి రవి, జిల్లా కార్యదర్శి కూనమల్ల కమలాకర్, ఉపాధ్యక్షుడు పోతురాజు నర్సయ్య, డివిజన్ అధ్యక్షుడు పత్రి కుమారస్వామి, పడిదెం రాజేందర్, కడగండ్ల యాకయ్య, యశోద నర్సింగమ్, బక్కి కుమారస్వామి, సాదు కర్ణాకర్, సాదు రాజు, సాదు శ్రీను తదితరులు ఉన్నారు.

## ఘనంగా సామాజికవేత్త షేక్ జావిద్ జన్మదిన వేడుకలు

నర్సంపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

మదర్సా దారులు మహబూబ్వియ యందు తెలంగాణ జనసమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు ముస్లిం ప్రముఖ నాయకులు ఉద్యమకారులు సామాజికవేత్త షేక్ జావిద్ యొక్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పేద పిల్లలకు కేక్ బిస్కెట్స్ చాక్లెట్స్ పంపిణీ చేశారు. వారు పేదలకు పండుగ సమయాలలో నిత్యవసర వస్తువులను పంపిణీ చేయడం దుప్పట్లు పంపిణీ కరోనా సమయంలో అన్ని వర్గాల ప్రజలకు బియ్యం పంపిణీ కార్యక్రమాలు చేశారు. ఇలాంటి సేవాభావం కలిగినటువంటి జావిద్‌కి తెలంగాణ జనసమితి పార్టీ మరియు అధికార పార్టీ వారు సముచిత స్థానం కల్పించి వీరి సేవలను ప్రజలకు అందించాలని మదర్స నాసిం మహమ్మద్ నోమాల్, ఆడపు చంద్రశేఖర్ అన్నారు. మదర్స ఉపాధ్యాయులు పేద పిల్లలు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# సైబర్ క్రైమ్‌లపై అప్రమత్తంగా ఉండాలి

## భూపాలపల్లి డిఎస్పి రాములు



*మొగుళ్ళపల్లి,ఫిబ్రవరి02,ప్రభాతవార్త :*
ఇటీవల పెరిగి పోతున్న సైబర్ క్రైమ్‌లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భూపాలపల్లి డిఎస్పి రాములు అన్నారు.శక్రవారం రాత్రి మండలంలోని మొట్లపల్లి గ్రామంలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు.డిఎస్పి రాములు నేతృత్వంలో సీఐ.నలుగురు ఏస్ఐలు, కానిస్టేబుల్ల బృందంతో ఆకస్మిక తనిఖిలు నిర్వహించారు.తనిఖీల్లో 3లీటర్ల గుడుంబా,గుర్తింపు పత్రాలు లేని 22 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్టు డిఎస్పి తేలిపారు.సంబందిత వాహనాల యజమానులు ధ్రువ పత్రాలను పోలీస్‌స్టేషన్‌లో చూపించి వాహనాలను తీసుకుకెళ్ళాలని సూచించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ..ప్రతి వ్యక్తి కూడ యూనిఫాం లేని పోలిసులుగా భావించి సంఘ వ్యతిరేకశక్తులను అరికట్టేందకు దోహదపడాలని సూచించారు.ప్రజల రక్షణ కోసమే పోలీసులు ఉన్నారన్నారు.నేరాల నియంత్రణ కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామన్నారు.నేరస్తులు ఆశ్రయం పొందితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని గ్రామస్తులను కోరారు.సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. వాహనాలు నడిపేటప్పుడు నిర్లక్ష్యం,అతివేగం తగదని సాధారణ డ్రైవింగ్ సజీవంగా ఉంచుతుందని,అతి వేగం ప్రాణాలు తీస్తుందని, వాహనాలపై ప్రయాణం చేసే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రజలకు భద్రత కల్పించ డంలో రాజీపడేది లేదన్నారు.ఈ తనిఖీల్లో చిట్యాల సీఐ వేణు చందర్,ఎస్.ఐ తీగల మాదవ్ గౌడ్,చిట్యాల,రేగొండ,గణపురం ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది,తదితరలు పాల్గోన్నారు.

## అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలి

### - భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



*భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:*
అర్హులైన గ్రాడ్యుయేట్లు అందరూ గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కోరారు. ఈ మేరకు శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల (గ్రాడ్యుయేట్స్ )నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో ఓటరుగా నమోదు కోసం ఫాం 18లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. జనరల్ ఓటు హక్కు ఉన్న (సాదారణ ఎన్నికల్లో ఓటరుగా నమోదైన మండలంలో మాత్రమే దరఖాస్తు చేసుకో వాలని సూచించారు. గతంలో గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓటరుగా నమోదై ఓటు హక్కు వినియోగించుకున్నప్పటికి ఇప్పుడు ఆ ఓటరు జాబితా చెల్లదని, కొత్తది దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. భూపాలపల్లి నియోజకవర్గంలో ఉన్న విజ్ఞులైన పట్టబద్రులు తప్పక ఎమ్మెల్సీ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ విద్యారంగం పట్ల కేంద్రానికి చిత్తశుద్ధి లేదు

### - ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు

*భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:*
ప్రభుత్వ విద్యారంగం పట్ల కేంద్రానికి చిత్తశుద్ధి లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అబద్దాలతో కూడిన బడ్జెట్ ప్రసంగం కొనిసాగిందన్నారు. సగం బడ్జెట్‌లోనూ 6 శాతం మాత్రమే విద్యారంగానికి ప్రాధాన్యత ఉందన్నారు.



## కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలం

*నర్సంపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని సామాన్య మధ్యతరగతి రైతు కార్మిక వర్గాలకు ఏ మాత్రం ప్రయోజనం లేదని ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ సభ్యులు కొత్తకొండ రాజమౌళి అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం నర్సంపేట పట్టణంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఉద్యోగులకు తీవ్ర నిరాశ కలిగించిందని, విద్యా సంస్థల్లో పోస్టుల భర్తీ అంశాన్ని అసలే ప్రస్తావించలేదన్నారు.ఆర్థిక మాంద్యం పేరుతో 35వేల కోట్ల బడ్జెట్‌ను తగ్గించడంతొ ప్రభుత్వ ఆర్థిక డొల్లతనం బయటపడింది అన్నారు.రైతు బంధు కొనసాగిస్తున్నామని చెప్పినప్పటికీ ఇప్పటివరకు తొలి విడత డబ్బులు రైతులకు అందలేదన్నారు.ఈ బడ్జెట్ పేద, మధ్యతరగతి ప్రజలకు నష్టం తప్ప ఏ మాత్రం లాభం లేదన్నారు.ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని,అంకెల గారడీ చేసిన బిజెపి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో దేశ ప్రజలంతా తగిన గుణపాఠం చెప్పాలన్నారు.ఈ సమావేశంలో ఎంసిపిఐయు చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్, ఏఐసిటియు కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి మాషుక్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణపై అవగాహన సదస్సు

*నర్సంపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త*



నులిపురుగులను నివారించడంపై అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ నెల 12 జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు వైద్య సిబ్బందికి ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఆశ అంగన్వాడీ కార్యకర్తలకు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ నులిపురుగులు చిన్నరుల ఎదుగుదలకు ఆటంకం కలిగిస్తాయన్నారు.పౌష్టిహారతోపాటు పరిశుభ్రత పాటించడం ఎంతో ముఖ్యమన్నారు.గ్రామాల్లో ఒకటి నుండి 19 సంవత్సరాల వయసు కలిగిన వారందరికీ మాత్రలు వేయించాలన్నారు.ముందస్తుగా వైద్య సిబ్బంది దీనిపై ప్రచారం నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని డాక్టర్ సుధా, సూపర్వైజర్ రాజు, స్టాఫ్ నర్సులు సునీత, ప్రవళిక, సిబ్బంది వినోద, పద్మ, సుజాత, ప్రభ, కరుణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించాలి

*దుగ్గొండి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త*
విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించాలని మండల నోడల్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని నాచినపల్లి హైస్కూల్‌లో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు తెలుగు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించే విధంగా నిరంతరం కృషి చేయాలన్నారు. విద్యార్థులు 10/10 జీపీ సాధించేవిధంగా చేయాలన్నారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయుడు మొగిళి, పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు ఎలా రాయాలి తెలుగుపైన మెలుకువలు విద్యార్థులకు అవగాహన కల్పించారు.పరీక్ష సెంటర్‌కు వెళ్లేటప్పుడు మంచి వాతావరణంలో రాయాలన్నారు. పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిలక్ష్మి, ఉపాధ్యాయులు మధు, మదుసూదన్ పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి పరామర్శ

*దుగ్గొండి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త*
మండలంలోని దేశాయిపల్లి గ్రామానికి చెందిన లాసాని కిషన్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని శుక్రవారం రాష్ట్ర రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్ పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ పరామర్శలో నాయకులు మోర్తాల చందర్‌రావు, రాజేశ్వర్‌రావు, ఎంపిటిసి మోర్తాల రాజు, గుండెకారి రంగారావు, హింగ్లిశివాజీ, గుండెకారి రవికుమార్, ల్యాండె రమేష్, హింగె రాజు, మోర్తాల రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి పడి గీతాకార్మికుడి గాయాలు

*దుగ్గొండి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త*
ప్రమాధవశాత్తు తాడిచెట్టుపై నుండి పడి గీతాకార్మికునికి తీవ్ర గాయాల పాలైన సంఘటన దుగ్గొండి మండలం మల్లంపల్లి గ్రామంలో శుక్రవారం జరిగింది. గ్రామస్తుల, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన తడుక రాజుగౌడ్ అనే గీతాకార్మికుడు రోజువారిగా ఉదయం తాటివనంకు వెళ్లి తాడిచెట్టు ఎక్కి గెలగీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి క్రిందపడ్డారన్నారు. తలకు తీవ్రగాయాలై ఎడమ కాలు విరిగిందన్నారు. చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరళించారన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని చుక్క రమేష్ పరామర్శించ ఓదార్చారు. ఈ పరామర్శలో మండల అధ్యక్షుడు తడుక కొమురయ్య, గీతాకార్మికులు గుండెబోయిన రమేష్, రాజు, కుమారస్వామి, మధు, రాజేందర్, నవీన్, చంద్రమౌళి, ప్రశాంత్, కర్ణాకర్ తదితరులు ఉన్నారు.

## లక్షలు వెంచించారు లక్షణంగా వదిలారు

### -సహకార సొసైటీలో సుపరులకే పరిమితమైన యంత్రాలు

*ప్రభాతవార్త, ఎల్కతుర్తి:*



ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఉన్న ది విశాల సహకార సొసైటీలో ఇంతకు ముందు ఉన్న యాజమాన్యం లక్షలు పెట్టి కొనుగోలు చెయ్యగా యంత్రాలు వరి కట్టలు చుట్టే యంత్రంతో పాటు, విత్తనాలు వేరు చేయు యంత్రాన్ని కొనుగోలు చేసినప్పటికీ యంత్రాలను తెచ్చి సూసైటి బ్యాంక్ ఆవరణలో ఉంచి వేసినప్పటికీ యంత్రాలను వినియోగించక రైతుల డబ్బును దుర్వినియోగం అయింది. కనీసం ఆ యంత్రాలను తీసి చూసే నాధుడే లేరు. ప్రజల సొమ్ము పాపము సొమ్ముగా మారిందని సొసైటీ బ్యాంకుకు వచ్చే రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుల సొమ్మును ఇలా దుర్వినియోగం చేయడం సమంజసం కాదని, సంబంధిత అధికారులు చొరవ తీసుకొని యంత్రాలను వాడే విధానంతో పాటు ప్రజలకు తెలియజేసి ఎంతో కొంత ఆదాయాన్ని సమకూర్చే విధానంగా చేకూర్చాలని ప్రస్తుతం ఉన్న పాలకవర్గాలకు రైతులు, సభ్యులు తెలియజేస్తున్నారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర చిరస్మరణీయం

## -మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



మరిపెడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్త

ఐదేళ్ల పదవీకాలంలో గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లు చేసిన కృషి ఎనలేనిదని వారి సేవలు చిరస్మరణీయమని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలోని మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అతిధిగృహంలో ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్‌ల ఆధ్వర్యంలో మండలంలోని 33మంది సర్పంచ్‌లను శాలువాలతో సత్కరించి మెమోంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సిఎం కేసిఆర్ నాయకత్వంలో నియోజకవర్గంలోని గ్రామాలన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టాయన్నారు. దేశంలో ఏ రాష్ట్రానికి రాని అవార్డులు తెలంగాణ రాష్ట్రానికి రావడం గర్వకారణమన్నారు. ప్రతి గ్రామంలో పల్లెప్రగతి, వాటర్‌ట్యాంక్, అంతర్గత సీసీరోడ్లు, డంపింగ్‌యార్డు, ట్రాక్టర్, నర్సరీలు ఇలా ఎన్నో రకాల అభివృద్ధి పనులు చేశామని గుర్తుచేశారు. ప్రజలు అధైర్యపడొద్దని మీ వెంట మేమున్నామని ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. రాబోయే పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ సత్తాచాటాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల సర్పంచ్‌లు, బిఆర్‌ఎస్ నాయకులు అచ్యుతరావు, గుగులోతు వెంకన్న, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

మహబూబాబాద్,ఫిబ్రవరి2,ప్రభాతవార్త



ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అన్నివర్గాలు పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి కాంపెల్లి శ్రీనివాస్ కోరారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణికి సంబందిత నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. కార్మికులకు ప్రమాధభీమా కల్పించాలని, నాలుగు లేబర్‌కోడ్‌లు రద్దు చేయలని డిమాండ్ చేశారు. తదితర సమస్యలపై చేట్టిన సమ్మెలో కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలన్నారు. యూనియన్ నాయకులు కడారి రామస్వామి, కాగిత శ్రీను, ముత్యం మహేష్, కందుకూరు శ్రీను, వెంగళరావు, దూపటి శ్రీనివాస్, ఎస్.కె నజీర్, పుచ్చకాయల జగన్, జి.మురళి, పుష్పరాజ్ పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకం

గార్ల, ఫిబ్రవరి2 ప్రభాతవార్త:

గ్రామపంచాయితీల సర్పంచుల పదవీకాలం ముగియడంతో మండలంలోని ఆయా పంచాయితీలకు ప్రత్యేక అధికారుల నియామక జాబితాను జిల్లా ఉన్నతాధికారులు విడుదల చేసినట్లు ఎంపిడిఓ రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో పెర్కోన్నారు. మండలంలోని 20గ్రామ పంచాయితీలలో గాను గార్ల, సత్యనారాయణపురం గ్రామపంచాయితీలకు ఎంపిడిఓ జి.రవీందర్, బాలాజీతండా, శేరిపురం గ్రామపంచాయితీలకు ఏఈ పి.వసుంధర, ముల్కనూరు, చిన్నకిష్టాపురం గ్రామపంచాయితీలకు ఎంపిఓ రజిని, పినిరెడ్డిగూడెం, గోపాలపురం గ్రామపంచాయితీలకు ఏఈఈ వి.వేణుగోపాల్‌రెడ్డి, పోచారం కోట్యానాయక్‌తండా గ్రామ పంచాయితీలకు ఏఈ కిషోర్‌కుమార్, చిన్నబంజరాతండా, పుల్లూరు గ్రామ పంచాయితీలకు తహశీల్దార్ స్వాతిబిందు, బిఆర్ఎన్ తండా, బుద్దారం గ్రామ పంచాయితీలకు ఏఈ అనిల్, మర్రిగూడెం, రాజుతండా గ్రామ పంచాయియతీలకు ఏఓ కావటి రామారావు, మద్దివంచ పంచాయితీకి ఎన్.సీతారామయ్య, పెద్దకిష్టాపురం, రాంపురం గ్రామపంచాయితీలకి డిప్యూటి తహశీల్దార్ సుధాకర్‌నాయక్, సీతంపేట గ్రామపంచాయితీకి కె.వంశీకృష్ణ,లను నియమించినట్లు ఆయన పెర్కోన్నారు.

# దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ప్రొ.వల్లూరి రామచంద్రంకు అభినందనలు

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :

కేయూ ప్రొ.వల్లూరి రామచంద్రంను శుక్రవారం ఆల్ ఇండియా యూనివర్శిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్‌పుల్ల శ్రీనివాసన, కేయూ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రొ.ఈసం నారాయణ ఆధ్వర్యంలో నాయకులు కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా పుల్ల శ్రీనివాస్, ప్రొ.ఈసం నారాయణ మాట్లాడుతూ కేయూ దూరవిద్యకేంద్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రొ.వల్లూరి రామచంద్రం అవిరాలమైన కృషిచేస్తారని తెలిపారు. ప్రొ.రామచంద్రం సార్ సేవలు యూనివర్శిటీకి ఎంతో అమోఘమన్నారు. కార్యక్రమంలో కేయూ టెక్నికల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సంఘాల నాయకులు డాక్టర్ పుల్ల శ్రీనివాస్, వి.నందయ్య, దూరవిద్య కేంద్రం పీఆర్వో డాక్టర్ సంగాల ఎఫ్రిమ్‌రాజ్, బొక్క మొగిలి, నమిండ్ల కిరణ్‌కుమార్, రాము తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకోవాలి

మహబూబాబాద్,ఫిబ్రవరి2,ప్రభాతవార్త



మహబూబాబాద్ జిల్లాలో పట్టభద్రులైన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని పిఆర్‌టియు టిఎస్ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టే ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌లో భాగంగా శుక్రవారం మున్సిపాలిటి పరిధిలోని జెడ్పిహెచ్‌ఎస్ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పట్టభద్రులు, ఉపాద్యాయులు వారివారి కుటుంబంలో అర్హత ఉన్న వారితో ఓటు నమోదు చేయించాలన్నారు. ఫిబ్రవరి 6న చివరి తేది ఉన్నందున గ్రాడ్యుయేట్ ఉపాద్యాయులు అర్హులైన వారి కుటుంబ సభ్యులకు ఫారాలు అందజేసి ఓటు నమోదును వేగవంతం చేయాలన్నారు. ఓటు వజ్రాయుధమని పట్టభద్రులైన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకొని ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి రామోజినాయక్, ఉమాదేవి, ప్రవీణ్‌కుమార్, వెంకన్న, పాఠశాల ప్రధానోపాద్యాయులు కోట్యనాయక్, మండలంలోని ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# మహబొడ్రాయికి జలాభిషేకం

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఫిబ్రవరి2,ప్రభాతవార్త



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని బొడ్రాయి గ్రామ దేవతకు శుక్రవారం డిహెచ్‌పి ఆధ్వర్యంలో సామూహిక జలాభిషేకం, పుష్పార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా డిహెచ్‌పి కార్యనిర్వహక్ గొర్రె చిట్టిబాబు మాట్లాడుతూ నేటి నుండి ఛలో తీర్థయాత్రల కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ నెల 5న జరుగనున్న మహబొడ్రాయి వర్షికోత్సవం నాటికి తీర్థయాత్ర బృందం మహబూబాబాద్‌కు తిరిగి చేరుకుంటుందన్నారు. తీర్థయాత్రలో ప్రసిద్ద ఆద్యాత్మిక పుణ్యక్షేత్రాలు దర్శించుకోవడం ద్వారా అట్టడుగు వర్గాల్లో శాంతియుత వాతావరణం పెంపొంది శాంతియు సమాజం ఏర్పడుతుందన్న సంకల్పంతో ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పి జిల్లా అధ్యక్షురాలు ఇరుకుల్ల లక్ష్మి, ప్రధాన కార్యదర్శి లింగంపల్లి సుగుణ, ఉపాధ్యక్షురాలు సాయిలమ్మ, భారతమ్మ, రాజమ్మ, ఉపేంద్రమ్మ, సుదర్శన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో బన్న ఐలయ్య జన్మదిన వేడుకలు

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :

హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్‌సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య 60వ జన్మదిన వేడుకను కళాశాలలోని తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ అంపశయ్య నవీన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బన్న ఐలయ్య అట్టడుగుస్థాయి నుంచి ఉన్నతమైన స్థానానికి ఎదిగాడని, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఎలాంటి మచ్చ లేకుండా సమర్థవంతంగా నిర్వహించిన వ్యక్తిలలో ఐలయ్య ఒకరని ఆయన అన్నారు. ఆయన పాలన దక్షతే కాకుండా గొప్ప సాహిత్యకారుడని పేర్కొన్నారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ బన్న ఐలయ్య మాట్లాడుతూ తన జీవితంలో ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొన్నానని, తనమీద ఉన్న అభిమానంతో మీ అందరి ఆధారాభిమానాలతో ఈస్థాయికి ఎదిగానని అన్నారు. కార్యక్రమంలో తెలుగు విభాగం అధ్యాపకులు డా.చిర్ర రాజు, డా.మామిడి లింగయ్య, డా.ప్రవీణ్‌కుమార్, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు బన్న ఐలయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# సర్పంచ్‌లకు ఆత్మీయ వీడ్కోలు

కురవి,ఫిబ్రవరి2,ప్రభాతవార్త

రాష్ట్రంలో ఐదేళ్ల సర్పంచ్‌ల పదవికాలం ముగిసినందున శుక్రవారం కురవి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జెడ్పిసీఈవో రమాదేవి హాజరై మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు అధికారంలో ఉన్నా లేకపోయినా సేవా బావం కలిగి ఉండాలన్నారు. అంకితభావంతో పనిచేసినప్పుడే ప్రజల్లో చిరస్థాయిగా నిలుస్తారన్నారు. అనంతరం ఆయా గ్రామల సర్పంచ్‌లను శాలువాలతో సత్కరించారు. యంపిపి గుగులోతు పద్మావతిరవినాయక్, జెడ్పిటిసి బండి వెంకట్‌రెడ్డి, యంపిడివో సరస్వతి, మాజీ ఎంపిపి బజ్జూరి ఉమాపిచ్చిరెడ్డి, గుండ్రాతిమడుగు సొసైటి చైర్మన్ గార్లపాటి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# లెప్రసి రహిత మండలంగా తీర్చిదిద్దాలి

## -మరిపెడ వైద్యాధికారి రవి

మరిపెడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్త



మరిపెడ మండలాన్ని లెప్రసి రహిత మండలంగా తీర్చిదిద్దే బాధ్యత ప్రజలతో పాటు అధికారులపై ఉందని పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటిలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆయన మాట్లాడుతూ జనవరి 30నుండి ఫిబ్రవరి 13వరకు మండలంలోని అన్ని గ్రామాలలో స్ర్కీనింగ్ టెస్టుల కార్యక్రమం జరుగుతుందన్నారు. అన్ని గ్రామాలలో ఆశా వర్కర్లు ప్రతి ఇంటిని సందర్శించి సర్వే చేపట్టడం జరుగుతుందన్నారు. కుష్టువ్యాది మైకో బ్యాక్టిరియల్ అనే బ్యాక్టిరియా వల్ల వస్తుందని ఇట్టి వ్యాది ముఖ్యంగా చర్మానికి, నరాలకు సొకుతుందన్నారు. లెప్రసి క్రమక్రమంగా పెరిగి వ్యాది లక్షణాలు బయటపడేందుకు మూడు నుండి ఐదు సంవత్సరాల సమయం పడుతుందన్నారు. స్త్రీ, పురుష బేదం లేకుండా ఎవరికైనా వ్యాది రావోచ్చన్నారు. వంశం పారంపర్యంగా ఈ వ్యాది సంక్రమించదన్నారు. ప్రజల సహకారంతోనే వ్యాది నిర్మూలన సాద్యమవుతుందని అన్నారు. ఎవరికైనా మచ్చలు, సహాజ చర్మం రంగు మారితే తమకు తెలియజేయాలన్నారు. వ్యాది సోకిన వారికి కాళ్లు, చేతులకు తిమ్మిర్లు రావడం, బలహీనతతోపాటు స్పర్శ కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. ఈ వ్యాదిని ప్రాథమిక దశలోనే గుర్తించి నట్లైతే నిర్మూలించడం నల్లేరుమీద నడకలాంటిదన్నారు. వారి వెంట డాక్టర్ కూచన, మానసలు ఉన్నారు.

## కొనసాగుతున్న సామాజిక తనిఖీ

### పాస్ ఆర్డర్ లేకుండానే పేమెంట్లు,డబుల్ జాబ్‌కార్డులు

నర్సింహులపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

మండల కేంద్రంలో 14వ విడుత సామాజిక తనిఖీ ప్రజావేధిక శుక్రవారం కొనసాగుతుంది.ముందుగా జాతీయ ఉపాధిహామీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏపిడి శాంతకుమారి కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు.మండలంలో 22 జిపిలకుగాను 13జిపిలకు సామాజిక తనిఖీ పూరైంది.కొత్తగా జాబ్‌కార్డుల మంజూరిలో జాప్యం జరుగుతుందని,కొన్ని జిపిలలో హక్కుదారుల సంతకాలు లేకుండా, పాస్ ఆర్డర్ లేకుండానే పేమెంట్లు గతంలో ఉమ్మడి జిపిలు ఉండగా కొని వాటినుండి విడిపోయి కొత్త గ్రామపంచాయతీలు ఏర్పాటుకాగ కొత్త జిపిలలో కూడ జాబ్‌కార్డులు ఉన్నాయని,పనిచేయని వారిపేర్లమీద పేమెంట్ జరిగినట్లు తేలింది.జయపురం గ్రామంలో మేట్లు ఉపాధి కూలీలకు డబ్బులు ఎక్కువగా ఇప్పిస్తామని అక్రమంగా డబ్బులు తీసకున్నట్లు బైటపడటంతో వారిని మెట్ల



బాద్యత నుండి తొలగించాలని షోకాజ్ నోటీసులు ఇవ్వాలని అధికారులను అదేశించారు. 13 జిపిలకుగాను రూ.2లక్షల 15వేల 87 అవుకతవుకలు జరుగాయని జిపి సెక్రెటరీలకు,ఈజిఎస్ సిబ్బందికి వార్నింగ్ రికవరీలకు రాసినట్లు సమాచారం.ఈ కార్యక్రమంలో డిఅర్‌డిఓ శాంతకుమారి,ఏవిసి యాకుబ్,అంబుడ్స్ మెన్ ఆదాము,ఎంపిడిఓ భారతి,ఎంపిఓ సోంమ్లానాయక్,ఏపిఓ భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## మానవహక్కుల సంఘం జిల్లా అధ్యక్షునిగా మహేష్

ఇనుగుర్తి,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



జాతీయ మావన హక్కుల కమీషన్ మహాబూబాబాద్ జిల్లా అధ్యక్షునిగా మండలంలోని చిన్నముప్పారం గ్రామానికి చెందిన నామాల మహేష్‌ను నియమంచినట్లు మావన హక్కుల కమీషన్ జాతీయ అధ్యక్షులు మంగళంపెల్లి హుస్సెన్ ఓ ప్రకటనలో తెలిపారు.

## బాదితులకు అండగా ఉంటాం. తహశీల్దార్

### బాదితులకు చేయూతగా జ్వాలా ట్రస్ట్

### ఇల్లు పూర్తిగా దగ్ధం3లక్షల ఆస్థి నష్టం

### కట్టు బట్టలతో మిగిలారు

మంగపేట ఫిబ్రవరి02, ప్రభాతవార్త

మంగపేట మండలంలోని రాజుపేట గ్రామంలో గురువారం అర్ధ రాత్రి విధ్యుత్ షాట్ సర్క్యూట్‌తో ఇల్లు నిప్పు అంటుకుని పూర్తిగా దగ్ధమైంది. బాదితుడు మోదుగు గోపి కట్టు బట్టలతో మిగిలారు.రాత్రి సమయంలో ఇంటిలో షాట్ సర్క్యూట్‌తో ఇంటిలో నుండి ఒక్క సారిగా మంటలు వ్యాపించడంతో ఇంటిలో ఉన్న గోపి ఇద్దరు పిల్లలు బయటకు పరుగులు తీశారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగక పోయినా ఇంటిలో ఉన్న బట్టలు, సామాన్లు, పొలం పత్రాలు, నగదు కాలిపోయింది. దీనిని తెలుసుకున్న తహశీల్దార్ బైరి వీరస్వామి, డిప్యూటీ తహశీల్దార్ జుబ్బురు మల్లేశ్వర్‌రావు, గిర్ధావరి నేత కుమారస్వామి అక్కడకు చేరుకుని బాదిత కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి 50కేజీల బియ్యం అందించారు. ప్రభుత్వం నుండి సహాయం త్వరగా అందే విధంగా చూస్తామని తహశీలా ్ధర్ పేర్కొన్నారు.బాదితునికి అండగా జ్వాలా ట్రస్ట్‌మంగపేట మండలంలోని రాజుపేటకు చెందిన మోదుగు గోపికి చెందిన ఇళ్ళు పూర్తిగా కాలిపోవడంతో ఆవిషయాన్ని తెలుసుకున్న జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ వారు బాదిత కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి రూపాయలు 5వేలు, 25కేజీల బియ్యం, పండ్లు దాతల సహాకారంతో అందించినట్లు ట్రస్ట్ చైర్మెన్ కోడెల నరేష్ తెలిపారు. ఉపాధ్యక్షులు పుల్లంశెట్టి అజయ్, ప్రధాన





కార్యదర్శి మునిగాల రాకేశ్, ఆత్మకూరి సతీష్, కొండపర్తి నరేష్, ముప్పారపు రాజు, కర్రి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం

నర్సింహులపేట,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని ఎంపిపి టేకుల యాదగిరిరెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌ల విడ్కోలు సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ.....సర్పంచ్‌లు గ్రామాల ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ,ప్రజల కష్టసుఖాల్లో బాగస్వామ్యం అవుతూ ప్రజల్లో మమేకమయ్యారన్నారు.గ్రామాల అభివృద్ధి అనునిత్యం పాటుపడ్తూ గ్రామాల అభివృద్ధికి సేవలందించారని,వారి సేవలను ప్రజలు మరిచిపోరన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భారతి,తహశీల్దార్ వివేక్,వైస్ ఎంపిపి దేవేందర్‌నాయక్,డిఈ నర్సింగ్ నాయక్,పంచాయతీ అధికారి సోంమ్లా నాయక్,తొర్రూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ టేకుల యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థుల దుర్మరణం

హాస్తన్‌పర్తి ప్రభాతవార్త:

శుక్రవారం కేయుసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఇండియన్ ఆయిల్ బంక్ వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. గురువారం రాత్రి 11:30 గంటలకు బొజ్జ విశ్వతేజ, తిప్పని సూర్యతేజ అను ఇద్దరు మిత్రులు వారి మరొక స్నేహితుడితో కలిసి రాత్రి కేయు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రముఖ కళాశాల వద్దకు వెళ్లి తిరిగి ముగ్గురు మిత్రులు కలిసి ఒకే బైక్ మీద తిరిగి ఎవరి ఇంటికి వారు వెళ్తుండగా పోలీస్ స్టేషన్ సమీపంలోని ఇండియన్ ఆయిల్ బంక్ వద్ద బైక్ నడుపుతున్న వ్యక్తి అతివేగంగా నడుపుతూ బైక్‌ను డివైడర్‌కు తగలించడంతో వెనకాలే కూర్చున్న విశ్వతేజ, సూర్యతేజ ఇద్దరు ఎగిరి కింద పడడంతో ఇద్దరి తలలకు బలమైన గాయాలు అయి, రక్తపు మడుగులో పడి ఉండడం గమనించి వారి వెనకాలే వచ్చిన వారి మిత్రులు తిరుమల్, సుదింద్ర ఇద్దరు వారిని ఎండీఎం ఆసుపత్రికి తీసుకుని పోయి చికిత్స చేయిస్తుండగా మొదట విశ్వతేజ చనిపోయాడు. ఆ తర్వాత సూర్యతేజను అతని కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని యశోధ ఆసుపత్రికి తరలించగా అతను కూడా అక్కడే చనిపోయాడు. ఇద్దరు కూడా ప్రస్తుతం బి.టెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నారు. ఇద్దరు మరి కొద్ది రోజుల్లో బీ.టెక్ పూర్తి చేసి ఉద్యోగం సాధించి తల్లిదండ్రులకు చెదోడు వాదోడుగా ఉంటారు అనుకుంటే ఇద్దరు విద్యార్థులు ఒకేసారి రోడ్డు ప్రమాదంలో మరణించడంతో రెండు కుటుంబాలలో విషాదం అలుముకుంది. బొజ్జ విశ్వతేజ తండ్రి అయినా బొజ్జ చంద్రమౌళి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇన్‌స్పెక్టర్ అబ్బయ్య కేసు నమోదు చేసి శవ పంచనామా కూడా చేయించారు. చేతికి అందవచ్చిన కుమారులు చేనిపోయిన వారి తల్లిదండ్రులను ఇన్‌స్పెక్టర్ అబ్బయ్య ఓదార్చారు. ఈ సందర్భంగా కేయుసీ ఇన్‌స్పెక్టర్ అబ్బయ్య మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, మద్యం సేవించి కాని హెల్మెట్ లేకుండా ఎట్టి పరస్థితుల్లో ఎవరు కూడా ఎటువంటి వాహనాలు నడపరాదని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల జాగ్రత్తగా వ్యవహరించి వారిని ఎప్పుడు ఒక కంట కనిపెట్టుకుంటూ ఉండాలని చెప్పాడు.

## ధర్మకర్తల మండలి నియామకం కోసం ప్రకటన

నర్సింహులపేట,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

మండల కేంద్రంలో చిన్న తిరుపతిగా పేరుగాంచిన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్దానం ధర్మకర్తల మండలి నియామాకం కోసం కమీషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ హైద్రాబాద్ వారి సూచన మేరకు అసక్తి కలిగిన వారు 20 రోజుల్లోపు ధరఖాస్తులను సమర్పించుకోవాలని ఆలయ ఈఓ వేణుగోపాల్ తెలిపారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### - ఏపిఓ చరణ్ రాజు

ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త:

2005 ఫిబ్రవరి 2న బండ్లకుంట అనే గ్రామంలో ప్రారంభమైన 100 రోజుల పనిని పేద ప్రజల కోసం పార్లమెంటులో అప్పటి దేశ ప్రధాని మన్మోహన్ సింగ్ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. 19వ సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలందరూ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించి మండల కేంద్రంలో ఆకులవారి ఘనపురం ఎర్రకుంట చెరువు వద్ద ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ చరణ్ రాజు పాల్గొని, ఉపాధి హామీ పథకం వలన అనేక మంది పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫెల్డ్ అసిస్టెంట్ సాంబశివరావు, 80 మంది కూలీలు పాల్గొన్నారు.



## సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌లో రామన్నగూడెం విద్యార్థి ప్రతిభ

ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలో జరుగుతున్న సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ 2024లో శుక్రవారం తెలంగాణ రాష్ట్రం నుండి బి.మణీష్ 8వ తరగతి జెడ్పిహెచ్ ఎస్.రామన్నగూడెం పాఠశాల విద్యార్థి మొదటి బహుమతి గెలుచుకున్నాడు. సీనియర్స్ విభాగంలో జి.రక్షిత 9వ తరగతి, జి.మైథిలి 9వ తరగతి విద్యార్థులు రెండవ బహుమతి గెలుచుకున్నారు. ఈ సందర్భంగా గైడ్ టీచర్ గూడూరు శ్యామ్ సుందర్ రెడ్డికి అలాగే విద్యార్థులు రక్షిత, మైథిలి, మణీష్‌కు రామన్నగూడెం ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ కొయ్యడ మల్లయ్య, ఉపాధ్యాయులు డి.సూర్యనారాయణ, రమాదేవి, రాంబాబు, సంధ్య, అవంతిక, వెంకటరమణ, భూమిరెడ్డి, నాగేశ్వర్‌రావు, వారి కుటుంబ సభ్యులు పాఠశాల యాజమాన్య కమిటీ శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ విజయం రాష్ట్రానికే గర్వకారణం అని వారు కొనియాడారు.

# పనులు పూర్తయేదెప్పుడు...ఉపయోగంలోకి వచ్చేదెప్పుడు!

## నత్తనడకన కొనసాగుతున్న బస్టాండ్ మరమ్మతు పనులు

గూడూరు, ఫిబ్రవరి 2, (ప్రభాతవార్త)

గూడూరులోని ఆర్టీసి బస్టాండ్ మరమ్మతుల పనుల్లో కొనసాగుతున్న జాప్యం కారణంగా అది ఉపయోగంలోకి రాని పరిస్థితి నెలకొని ఉంది. పట్టణ నడిబొడ్డున జాతీయ రహదారిపై ఉన్న బస్టాండ్ ప్రాంగణం పేరుకేనా అన్నట్లు నిర్లక్ష్యానికి గురవుతున్నది. బస్టాండ్ ఉండి కూడా బస్సులు బస్టాండ్ ప్రాంగణంలోకి వెళ్లని పరిస్థితిలో ప్రయాణీకులు రోడ్లపైనే వేచి ఉంటున్న పరిస్థితిపై మండల ప్రజలు, మీడియా ఎంతో కాలంగా మొత్తుకుంటున్నప్పటికీ ఆర్టీసి అధికారులు పట్టింపు లేని ధోరణిని ప్రదర్శిస్తున్న తీరు తీవ్ర విమర్శలకు దారి తీస్తున్నది. ఎప్పుడో ఒకసారి తమకు తప్పదన్నట్లు కొన్ని రోజుల పాటు బస్సులను బస్టాండ్‌లోకి మళ్లించి ఆ తర్వాత ఎప్పటి పరిస్థితినే కొనసాగిస్తున్నారు. ఆరు మాసాల క్రితం గూడూరు బస్టాండ్ స్థలం చుట్టు ప్రహరీగోడ నిర్మాణంతో పాటు బస్టాండ్ భవనం, మూత్రశాలలు, మరుగుదొడ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేసింది. వీటి నిర్మాణ భాధ్యత తీసుకున్న కాంట్రాక్టర్ ప్రహరీగోడ నిర్మాణం పూర్తి చేసి బస్టాండ్ భవన మరమ్మతులకు సంబంధించి కొన్ని పనులు పూర్తి చేసాడు. మూత్రశాలలు, మరుగుదొడ్ల మరమ్మతుల పనులు పెండింగ్‌లో ఉండగా ఈ భవనాలకు పెయింటింగ్ కూడా వేయాల్సి ఉంది. కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తయి మూడు మాసాలు కావస్తుండగా మరమ్మతుల పనులు



మాత్రం నత్తనడకన కొనసాగుతున్నాయి. దీని కారణంగా ఎప్పటిలాగే చుట్టు పక్కల వ్యాపారులు చెత్తాచెదారం పడవేస్తూ ప్రాంగణాన్ని డంపింగ్‌యార్డులాగా ఉపయోగిస్తున్నారు. కాగా బస్టాండ్ నిరుపయోగంగా ఉంటున్న తీరుపై 'వార్త' దిన పత్రిక ఇటీవల వరస కథనాలు ప్రచురించింది. దీనికి స్పందించిన మానుకోట, నర్సంపేట డిపోమేనేజర్లు మాట్లాడుతూ మరమ్మతుల పనులు వేగవంతం చేయిస్తామని, బస్టాండ్ ప్రాంగణాన్ని ఉపయోగంలోకి తెస్తామని చెప్పారు. ఇది చెప్పి ఇప్పటికి 15 రోజులు గడిచిపోయినా మరమ్మతుల పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. బస్సులు కూడా బస్టాండ్‌లోకి వెళ్లడం లేదు. ఈ అధికారులకు బస్టాండ్ ప్రాంగణంలో పనులు నడుస్తున్నట్లు సమాచారం ఉన్నట్లు చెపుతుండడం మాత్రం గమనార్హం! ఈ పరిస్థితుల్లో ఎట్టకేలకు శుక్రవారం సంబంధిత కాంట్రాక్టర్ సారంగపాణిని పనుల జాప్యంపై 'ప్రభాతవార్త' ప్రశ్నించగా మూత్రశాలలు, మరుగుదొడ్ల కొరకు వేసే టైల్స్ దొరకక ఆలస్యం జరుగుతున్నదని చెప్పడం ఆశ్చర్యకరం! పెయింటింగ్ పనులు ఇప్పుడు మొదలు పెడతామని ఆయన చెప్పారు. ఆర్టీసి అధికారులేమో మరమ్మతుల పనులు పూర్తయితేనే బస్సులు బస్టాండ్‌లోకి పంపిస్తామని చెప్పడం, మరోవైపు పనులు పూర్తి కాకుండా ఆలస్యం జరగడం వెరసి ఈ పరిస్థితి ప్రయాణీకులకు ఇబ్బందికరంగా మారింది. ఆర్టీసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు దీనిపై ఉదాసీనంగా ఎందుకు వ్యవహరిస్తున్నారని కూడా ప్రయాణీకులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా పనులు వేగవంతం చేసి ప్రయాణీకులు రోడ్లపై బస్సుల కొరకు వేచి చూసే ఇబ్బందికర పరిస్థితులు తొలిగించాలని కోరుతున్నారు.

## జాతర స్థలాన్ని సందర్శించిన తహసిల్దార్

గూడూరు, ఫిబ్రవరి 2, (ప్రభాతవార్త)

మండలంలోని ఏపూరు శివారులో నిర్వహించే గబ్బిలాలమడుగు మినీమేడారం జాతర స్థలాన్ని గూడూరు తహసిల్దార్ అశోక్‌కుమార్ శుక్రవారం సందర్శించారు. ఏపూరు గ్రామపంచాయతి ప్రత్యేకాధికారిగా శుక్రవారం భాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ జాతర నిర్వాహకులతో కలిసి వనదేవతల గద్దెలను సందర్శించారు. దేవతలకు మొక్కుకొని జాతర నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. కాగా ఈనెల 21 నుండి నాలుగు రోజుల పాటు ఇక్కడ జరిగే సమ్మక్క, సారాలమ్మ జాతరకు వచ్చే భక్తుల సౌకర్యం కొరకు అవసరమైన ఏర్పాట్లు చేసే దిశగా చర్యలు చేపట్టాలని జాతర నిర్వాహకులు తహసిల్దార్‌కు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు ఒక వినతిపత్రాన్ని కూడా ఆయనకు అందజేసారు. మండలంలో మొట్టమొదటి మినీ మేడారం జాతర ఇక్కడ ప్రారంభమైందని తెలిపారు. గ్రామ సమీపంలోని పాకాలవాగు ఒడ్డున ఏర్పాటు చేసిన గద్దెలపైకి జాతర సందర్భంగా వనదేవతలు చేరుకుంటారని, పెద్ద సంఖ్యలో భక్తులు తల్లులను



దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారని తెలిపారు. కనీస సౌకర్యాలు లేక ప్రతిసారి భక్తులు ఇబ్బంది పడుతున్నారని వివరించారు. అంతకుముందు ఏపూరులోని పల్లెప్రకృతి వనాన్ని తహసిల్దార్ పరిశీలించి ఆ తర్వాత గ్రామపంచాయతి కార్యాలయాన్ని సందర్శించారు. అక్కడ పంచాయతి కార్యదర్శి, గ్రామస్తులతో మాట్లాడారు.

## కాంగ్రెస్ ఎంపి టికెట్ కొరకు ధరఖాస్తు

గూడూరు, ఫిబ్రవరి 2, (ప్రభాతవార్త)

మానుకోట పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్‌పార్టీ ఆశావహుడుగా ఉన్న మండలంలోని మద్రిమిట్ట గ్రామానికి చెందిన ఎట్టి వెంకన్న శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ అధిష్టానానికి టికెట్ కొరకు ధరఖాస్తు చేసుకున్నారు. ఈమేరకు హైదరాబాద్‌లోని గాంధీభవన్‌కు తన అనుచరగణంతో తరలివెళ్లిన వెంకన్న ఎంపి టికెట్ కొరకు ధరఖాస్తు అందజేసాడు. ఆదివాసీ తెగకు చెందిన ఎట్టి వెంకన్న విద్యుత్‌శాఖలో డిఇగా పని చేస్తున్నారు. గత కొంతకాలంగా కాంగ్రెస్‌పార్టీ నుండి మానుకోట ఎంపి టికెట్ తనకు కేటాయించాలని పార్టీ అధిష్టానాన్ని, నేతలను కోరుతూ వస్తున్నాడు. కాగా శుక్రవారం ఎంపి టికెట్ కొరకు ధరఖాస్తు చేసుకున్న వెంకన్న మాట్లాడుతూ ఎస్టీ రిజర్వేషన్‌లో మానుకోట పార్లమెంటు స్థానానికి గత 15 సంవత్సరాలుగా పార్టీ నుండి ఆదివాసీ సామాజిక వర్గానికి కాకుండా వేరే సామాజికవర్గానికి అవకాశమిస్తున్నారని, ఈసారి కాంగ్రెస్‌పార్టీ నుండి ఆదివాసీ బిడ్డగా తనకు అవకాశమిస్తే 1.5 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొంది కాంగ్రెస్‌పార్టీకి



కానుకగా ఇస్తానన్నారు. ఆయన వెంట ములుగు, ఇల్లందు నియోజకవర్గాల సీనియర్‌నాయకులు పాల్గొన్నారని తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి పడిగె నాగేశ్వర్‌రావు తెలిపారు.

## టిపిటిఎఫ్ మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ

కేసముద్రం, ఫిబ్రవరి 2, (ప్రభాతవార్త)

టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 11, 12 తేదీల్లో ఖమ్మంలో నిర్వహించనున్న రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్లను ఆ సంఘం మండలశాఖ ప్రతినిధులు శుక్రవారం కేసముద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండలశాఖ అధ్యక్షుడు సిహెచ్ వెంకట్రామనర్సయ్య మాట్లాడుతూ ఖమ్మంలో రెండు రోజుల పాటు రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతరాలు లేని విద్య, ప్రజల హక్కు, భాధ్యత అనే అంశంపై జరిగే ఈ మహాసభలకు ఉపముఖ్యమంత్రి భట్టు విక్రమార్కమల్లు హాజరు కానున్నట్లు తెలిపారు. రెండు రోజుల పాటు వివిధ విద్యా సదస్సులు జరిగే ఈ మహాసభలకు ఉపాధ్యాయులు పెద్దెత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ తండ సదానందం, హెచ్‌ఎం రాజు, మండల భాధ్యులు నర్సింహరాజు, సదయ్య, సురేష్, నర్సయ్య, మోహనకృష్ణ, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.



# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## మానుకోట పార్లమెంట్ టికెట్ సాంబయ్యకు ఇవ్వాలి

కేసముద్రం, ఫిబ్రవరి 2, (ప్రభాతవార్త)



మానుకోట పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్‌పార్టీ నుండి ఆ పార్టీ సీనియర్ నాయకుడు రాయపురం సాంబయ్యకు కేటాయించాలని ఏకలవ్య సంఘం జిల్లా ఇంచార్జి కట్ల పాపయ్య కోరారు. ఈమేరకు కేసముద్రంలో శుక్రవారం నిర్వహించిన సంఘ సమావేశంలో తీర్మానం చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ నుండి గిరిజన సమాజిక వర్గంలో అనేక వర్గాలకు న్యాయం జరిగిందని, ఎరుకల కులస్థులకు రాజకీయ, ఆర్థిక న్యాయం జరగలేదన్నారు. గత ఇరవయ్యేళ్లుగా కాంగ్రెస్ పార్టీ కొరకు పని చేస్తున్న సాంబయ్యకే ఈసారి మానుకోట పార్లమెంటు అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించాలని డిమాండ్ చేసారు. టికెట్ ఇస్తే సాంయ్యను కష్టపడి గెలిపించుకుంటామన్నారు. ఈ సమావేశంలో పేరం బక్కయ్య, మల్లేష్, భద్రయ్య, శ్రీను, ముత్తయ్య, ఉప్పలయ్య, మల్లయ్య, వెంకటమ్మ, లక్ష్మి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

కేసముద్రంరూరల్, ఫిబ్రవరి 2, (ప్రభాతవార్త)



విద్యార్థులు ఇష్టపడుతూ కష్టపడి చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని మండల విద్యాధికారి నల్ల లింగయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని పెనుగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. డిఈఓగా శ్రావణి, ఎంఈఓగా అమీర్, హెడ్మాస్టర్‌గా ప్రసన్న, ఉపాధ్యాయులుగా సన, చరణ్, శ్రీవాణిలు ఛాత్రోపాధ్యాయులుగా విధులు నిర్వహించి తొటి విద్యార్థులకు బోధించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యాదగిరి అధ్యక్షతన జరిగిన సమావేశానికి మండల విద్యాధికారి హాజరై మాట్లాడుతూ ప్రతి రోజు ఉపాధ్యాయులు బోధించే విషయాలను శ్రద్ధగా విని ఇంటికి వెళ్లాక మరోసారి నెమరువేసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషిచేయాలన్నారు. అనంతరం పబ్లిక్ పరీక్షలు వ్రాయబోయే పదొవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అంజయ్య, హుస్సేన్, గుర్నాధరావు, భాస్కర్, సత్యం, శ్రీనివాసరావు, కిషన్, శ్రీనివాస్, సుమతి, యాకమ్మ, గ్రామస్థులు ఉపేందర్‌రెడ్డి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

**- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

*నర్సంపేట, ఫిబ్రవరి 2, (ప్రభాతవార్త)*

పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. శుక్రవారం లక్నేపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఓరియంటేషన్ 2024 కార్యక్రమ పరిశీలించారు. జనవరి 31 ఫిబ్రవరి రెండో తేది వరకు మూడు రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తున్నదని, అందులో భాగంగా ఓరియంటేషన్ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో 10 తరగతి తొలిమెట్టు లాంటిదని,



విద్యార్థులు ఇష్టపడి చదివి పరీక్షల్లో మంచి ర్యాంక్ సాధించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతతో పాటు ఉత్తమ గ్రేట్ పొందేలా బోధించాలని కలెక్టర్ కోరారు. విద్యార్థులు రాతపరమైన అంశాలను జాగ్రత్త ప్రజెంట్ చేసే విధంగా తగిన సమయం నుంచి జవాబు రాసే విధానాన్ని పాటించాలన్నారు. విద్యార్థులు అత్యధిక జీపిఏ 10/10 సాధించే మెలకువలు పాటించాలని సూచించారు. రాబోయే 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో భయం, ఆందోళన లేకుండా ధైర్యంతో పరీక్షలు రాయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, ఎంఈవో రత్నమాల, హెడ్మాస్టర్ మాధురి, రిసోర్స్ పర్సన్స్ ఇతరులు పాల్గొన్నారు.

# పిల్లలతో వెట్టిచాకిరి చేయిస్తే కఠిన చర్యలు

**-పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం**

**-జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్‌జి పాటిల్**

*మహబూబాబాద్,ఫిబ్రవరి2,(ప్రభాతవార్త)*

మహబూబాబాద్ జిల్లాలో చిన్నపిల్లలను ఎవరైనా పనిలో పెట్టుకొని వెట్టివాకిరి చేయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్‌జి పాటిల్ హెచ్చరించారు. ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా ఈ యేడాది అడిషనల్ ఎస్పి జోగుల చెన్నయ్య నేతృత్వంలో 58మంది బాలకార్మికులకు విముక్తి కల్పించి వారిని చైల్డ్‌లైన్ వెల్ఫేర్ కమిటి ఎదుట హాజరు పరిచి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఇందులో ప్రతిభ కనభర్చిన ఆర్.ఎస్.ఐ సునందా, ఎస్సై మౌలానాలను అభినందించి శుక్రవారం వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల్లో ప్రధానంగా బాలకార్మిక వ్యవస్థ ఒకటని అన్నారు. 5నుండి 14సంవత్సరాల లోపు పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లైతే వారి ప్రాథమిక హక్కులకు భంగం కలిగినట్లే అన్నారు. బాల కార్మికులుగా కొన సాగుతున్న వారికి సరైన విద్య లేకపో వడంతో ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయని పోటీతత్వం నిండిన సమాజంలో అన్ని రకాలుగా వెనుకబడి పోతున్నా రన్నారు. దీంతో వారి పెద్దపెరిగాక ఉపాధి దొరుకక పలువురు నేరాలకు పాల్పడుతున్నా రన్నారు. జిల్లాలో బాలలను కార్మికులుగా పెట్టుకున్న 38మంది యజమానులపై కేసులు పెట్టడం జరిగిందన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనబడితే వెంటనే డయల్ 100కి లేదా చైల్డ్‌లైన్ టోల్‌ఫ్రీ నెంబర్ 1098కు ఫోన్ చేసి సమాచారం అంది ంచాలన్నారు.



# ఉపాధిహామీ పథకాన్ని పకడ్బందీగా అమలుచేయాలి

**-అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్**

*బచ్చన్నపేట, ఫిబ్రవరి2 (ప్రభాతవార్త) :*

ఉపాధిహామీ పథకాన్ని పకడ్బందీగా అమలుచేయాలని ప్రతీ కూలీకి వందరోజుల పని కల్పించాలని రికార్డులు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, నర్సరీల్లో ప్రజలకు అవసరమయ్యే మొక్కలు నాటాలని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ సూచించారు. శుక్రవారం ఆలీంపూర్ నర్సరీని పరిశీలించిన అనంతరం ఉపాధిహామీ పని జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి అక్కడ కూలీలతో మాట్లాడారు. ఈజీఎస్ దినోత్సవం సందర్భంగా ఉపాధిహామీ కూలీలు పోలేబోయిన నర్సింహులును శాలువాతో సత్కరించారు. అనంతరం కేక్ కట్‌చేశారు. అనంతరం జీపీ రికార్డులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెలాఖరు వరకు ఇంటి, నల్లాపన్నులు వందశాతం పూర్తి కాఖలని ఆదే శించారు. జీపీ రికార్డులు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. ఉపాధి కూలీలు ఎంతమంది పనిచేస్తున్నారు, జాబ్‌కార్డులు ఎన్ని, ఇంటి,నల్లాపన్నుల డిమాండ్ ఎంత, ఎన్ని ఇండ్లు ఉన్నాయని, అభివృద్ధి ప్రణాళికలు రూపొందించారా అన్న విషయాలపై పంచాయతీ కార్యదర్శి రేవతిని అడిగి



తెలుసు కున్నారు. ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగిసి నందున ప్రత్యేకాధికారుల పాలన ప్రారంభమైందని, ప్రజలకు అధికారులు జవాబుదారి తనంగా వ్యవహరించాలన్నారు. ప్రతీరోజు తాగునీటి సరఫరా సక్రమంగా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఉపాధిరికార్డులను ఆయన పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీపీవో రంగాచారి, జడ్పీ సీఈవో అనిల్ కుమార్, డీఆర్‌డీవో మొగులప్ప, ఎంపీడీవో రఘురామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల వసతులపై సమగ్ర నివేదిక ఇవ్వాలి

**మొదటి పేజి తరువాయి**

కేంద్రాలను అధికారులు సందర్శించి కావాల్సిన వసతులను నివేదికలో పొందు పర్చాలని ప్రస్తుతం ఉన్న వసతులను నమోదు చేసి అందజేయాలన్నారు. అదేవిధంగా భయభ్రాంతులకు, ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛా వాతావరణంలో జరిగేలా ఎన్నికలకు కావాల్సిన ఏర్పాట్లపై దృష్టి పెట్టాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్‌జి పాటిల్ మాట్లాడుతూ అధి కారులు సమ న్వయంతో పోలింగ్ కేంద్రాలను సంయు క్తంగా కలిసి సంద ర్శించా లన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వారిగా నివేదిక ఇవ్వాల న్నారు. ఈ సమావేశంలో జిల్లా అధనపు కలెక్టర్లు లెనిన్ వత్సవ్ టోప్పో, డేవిడ్, అధనపు ఎస్పి చెన్నయ్య, ఆర్డీవోలు అలివేలు, నర్సింహరావు, డిఆర్డిఏ పిడి సన్యా సయ్య, తహ శీల్దార్లు, ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఈవీఎంలను పరిశీలించిన కలెక్టర్ సిక్తాపట్నాయక్

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కేంద్రంలో ఈ నెల 5వ తేది నుండి నిర్వహించే ఈవీఎంల మొదటి దశ తనిఖీ ఏర్పాట్లను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ శుక్రవారం పరిశీలించారు. అక్కడ చేస్తున్నట్ల ఏర్పాట్లను అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, మహేందర్‌జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, హనుమకొండ ఆర్డీవో ఎల్.రమేష్, ఇతర అధి కారులతో కలిసి తనిఖీ చేశారు.



# రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**-జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ ఉత్సవ్‌టోప్పో**

*మరిపెడ,ఫిబ్రవరి2,(ప్రభాతవార్త)*



మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మహబూబాబాద్ అడిషనల్ కలెక్టర్ లెనిన్ ఉత్సవ్ టోప్పో అధికారులను ఆదేశించారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలో శ్రీరామవిలాస్ బజార్‌లో గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సౌకర్యవంతంగా ఉండే అభివృద్ధి పనులపై నిర్లక్ష్యం తగదన్నారు. మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ రాజును ఆదేశించారు. విస్తరణ పనులకు సహకరించిన వారిపట్ల పోలీస్ సిబ్బందితో పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. ఈ పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ రాజు, 7వ వార్డు కౌన్సిలర్ ఊరుకొండ శ్రీనివాస్, మున్సిపల్ మేనేజర్ మురళీకృష్ణ, వీరన్న, అహ్మద్, శ్రీను, పాష తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ డ్రైవర్లకు ప్రశంసా పత్రాలు అందజేత

*మహబూబాబాద్,ఫిబ్రవరి2,(ప్రభాతవార్త)*



మహబూబాబాద్ జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్‌లకు కేటాయించిన ప్రభుత్వ వాహనాలు మైంటెనెన్స్ చేయడంలో ఉత్తమ ప్రతిభ కనభర్చిన డ్రైవర్స్ సిబ్బందికి శుక్రవారం జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్‌జి పాటిల్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ వాహనాలను ఏ.ఆర్ డిఎస్పి విజయ్‌ప్రతాప్, ఎస్.బి సిఐ బాలాజీ వరప్రసాద్, ఆర్.ఐ ఎంటివోల టీంలచే వాహనాల కండిషన్‌పై ఇన్‌స్పెక్షన్ చేసి రిపోర్టు తీసుకోవడం జరిగిందన్నారు. వాహనాలను సక్రమంగా ఉపయోగించుకొని కండిషన్‌లో ఉండేలా ఎప్పటికప్పుడు చెక్‌చేసుకొని విధులు నిర్వహించిన డ్రైవర్లను అభినందించారు. ప్రతి సంవత్సరం ఇదేవిధంగా ఇన్‌స్పెక్షన్ నిర్వహించి ప్రతిభ కనభర్చిన వారికి ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని డ్రైవర్లు తమకు కేటాయించిన వాహనాలు కండిషన్‌లో ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి జోగుల చెన్నయ్య, ఆర్.ఐ ఎంటివో సోములు, సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టబద్ధుల దరఖాస్తు గడువు తేది పొడగించాలి

*నల్లబెల్లి, ఫిబ్రవరి 2, (ప్రభాతవార్త)*

వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టబద్దుల దరఖాస్తుల గడువు ఫిబ్రవరి 6తో ముగుస్తుండగా దరఖాస్తు గడువు తేదిని పెంచాలని కోరుతూ నల్లబెల్లి మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజేష్‌కి తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. యువతి, యువకులు, విద్యావంతులు దూర ప్రాంతాలలో ఉన్నందున ఇట్టి విషయాలన్నింటిని పరిగణలోకి తీసుకొని భారత ఎన్నికల కమీషన్‌కు జిల్లా కలెక్టర్‌కు నివేదించి గడువును పొడగించాలని కోరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొట్ల శ్రీనివాస్, ఎర్రబెల్లి కాంతరావు, నాగెల్లి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

